# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజులా దాసు

తెలంగాణ సోమవారం, 29 - సెప్టెంబర్ - 2025 సంపుటి : 16 సంచిక : 62 పేజీలు 08 వెల : 6/-




## భారత్ ఖాతాలో ఆసియాకప్

### విశేషంగా రాణించిన స్పిన్నర్లు

**దుబాయ్:** ఆసియాకప్ టీ20 టోర్నమెంట్‌లో భారత క్రికెట్ జట్టు చాంపియన్‌గా నిలిచింది. బౌలర్లు విశేషంగా రాణించిన చోట.. బ్యాటర్లు కాస్త తడబడినా తిలక్ వర్మ (53 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 69 నాటౌట్) అజేయంగా నిలిచాడు. తద్వారా పాకిస్థాన్‌కు వరుసగా మూడో ఓటమిని రుచి చూపిస్తూ భారత్ 5 వికెట్ల తేడాతో గెలిచింది. అలాగే టోర్నీలో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లోనూ గెలిచి కప్‌ను గెలవడం విశేషం. ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్లు సాహిబ్‌జాదా ఫర్హాన్ (38 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సర్లతో 57), ఫఖర్ జమాన్ (35 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 46), సయీమ్ అయూబా (14) మాత్రమే ఫర్వాలేదనిపించగా.. ఎనిమిది మంది బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. స్పిన్నర్లు కుల్దీపనకు నాలుగు.. అక్షర్, వరుణ్, పేసర్ బుమ్రాలకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లకు 150 పరుగులు చేసి గెలిచింది. దూబే (22 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 33), శాంసన్ (21 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్‌తో 24) సహకరించారు. అష్రాఫ్‌కు మూడు వికెట్లు దక్కాయి. పాక్ విధించిన స్వల్ప ఛేదనలో భారత్‌కు ఆరంభంలోనే గట్టి ఝులక్‌లు తగిలినా తిలక్ వర్మ ఎదురొడ్డి నిలిచాడు. అతడికి శాంసన్, దూబే సహకరించారు. తాజా టోర్నీలో ఎదురు లేకుండా సాగిన ఓపెనర్ అభిషేక్ (5)ను కట్టడి చేయడంలో ఈసారి పాక్ బౌలర్లు సఫలమయ్యారు. రెండో ఓవర్‌లో పేసర్ అష్రాఫ్ స్లోబాల్‌ను సిక్సర్‌గా మలిచే ప్రయత్నంలో తను క్యాచ్ అవుటయ్యాడు. ఇక తర్వాతి ఓవర్‌లోనే కెప్టెన్ సూర్య (1) క్యాచ్‌ను కెప్టెన్ సల్మాన్ అద్భుతంగా పట్టేశాడు. దీనిపై రివ్యూ కోరినా ఫలితం లేకపోయింది. పేసర్ షహీన్ ఈ వికెట్ తీశాడు. అటు పెద్దగా ఆకట్టుకోలేకపోతున్న ఓపెనర్ గిల్ (12) ఈ క్లిష్ట పరిస్థితిలో నిలుస్తాడని ఆశించినా అతడూ నిరాశపరిచాడు. అష్రాఫ్ ఓవర్‌లోనే మిడాఫ్‌లో రౌఫ్‌కు క్యాచ్ ఇచ్చాడు. దీంతో తొలి నాలుగు ఓవర్లలోనే జట్టు 3 వికెట్లు కోల్పోయింది. అప్పటికి స్కోరు 20 పరుగులే కావడం గమనార్హం. అయితే ఈ దశలో తిలక్–శాంసన్ జోడీ ఆదుకునే ప్రయత్నం చేసింది. ఆరో ఓవర్‌లో తిలక్ 4,6తో 11 రన్స్ రావడంతో పవర్‌ప్లేలో జట్టు 36/3తో నిలిచింది.

మిగతా 8లో..

### పది ఏళ్లు అవకాశం ఇవ్వండి

## ఫ్యూచర్ సిటీ అంటే ఏంటో చూపిస్తా

- విదేశాల గురించి ఇంకెన్నాళ్లు మాట్లాడుకుందాం?
- బయటి దేశాలవారు గొప్పగా చెప్పుకొనేలా చేస్తా
- ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతికి బుల్లెట్ రైలు
- అండర్ గ్రౌండ్ విద్యుత్తు లైన్: సీఎం రేవంత్‌రెడ్డి
- ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి శంకుస్థాపన





టైమ్స్ ఆఫ్ వార్త – ఇబ్రహీంపట్నం

భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచం అబ్బురపడేలా నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. న్యూయార్క్‌ను మరిపించే నగరాన్ని కడతామన్నారు. దుబాయి, న్యూయార్క్, టోక్యో, సింగపూర్ వంటి ప్రాంతాలకు వెళ్లివచ్చి అద్భుతంగా ఉన్నాయంటూ ఇంకెన్నాళ్లు గొప్పగా చెప్పుకొంటామని ప్రశ్నించారు. మన ప్రాంతం గురించి బయటి దేశాలవారు గొప్పగా చెప్పుకొనేలా చేయాలన్నదే తన సంకల్పమని ప్రకటించారు. అందుకే భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించాలని, ప్రపంచమంతా దీనివైపే చూసేలా చేయాలని తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రానున్న పదేళ్లలో ప్రపంచంలో ఉండే ఫార్చ్యూన్ 500 కంపెనీలు ఈ సిటీలో ఉండాలన్నదే లక్ష్యమని చెప్పారు. ఆదివారం కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయానికి, గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్–1 నిర్మాణాలకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "ఫ్యూచర్ సిటీని గొప్ప నగరంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది. ఇందుకు ప్రజలందరి సహకారం కావాలి. చిన్న చిన్న సమస్యలేవైనా ఉంటే పరిష్కరించుకుందాం. ప్రభుత్వం ఉదారంగా మిమ్మల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉంది. నేను కూర్చుని మీ సమస్యలను పరిష్కరిస్తాను. వచ్చే డిసెంబరులో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయ భవనాన్ని, స్కిల్ యూనివర్సిటీని పూర్తి చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. అప్పుడు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తామన్నారు. ప్రపంచంలో ఎవరు ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవల్‌పమెంట్ అథారిటీ కార్యాలయంలోనే కూర్చుని మాట్లాడతానని, ప్రపంచాన్ని ఇక్కడికే రప్పిస్తానని అన్నారు. భూములుంటే వాటిని ఎవరైనా లాకర్‌లో పెట్టుకుని తిరుగుతారా? వాటిని దాచిపెడితే దాగేవా? అని ప్రశ్నించారు. అర్థంలేని విమర్శలు చేస్తున్నారని తప్పుబట్టారు. ముందుచూపు ఆలోచన వల్లే నేడు హైటెక్ సిటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, సైబరాబాద్, సిలికాన్ వ్యాలీ, ఔటర్ రింగ్‌రోడ్డు సదుపాయాలు వచ్చాయి" అని సీఎం అన్నారు. ఒక గొప్ప నగరాన్ని నిర్మించడానికి ఉండాల్సిన అర్హతలన్నీ భారత్ ఫ్యూచర్ సిటీకి ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## గ్రూప్ వన్ ఉద్యోగాల భర్తీ చారిత్రాత్మకం

- పేదలకు జరిగే మేలును ప్రతిపక్షాలు అడ్డుకోవద్దు.
- ప్రతిరోజు మధిర నియోజకవర్గం పనులు రివ్యూ చేసే పడుకుంటాను
- నారాయణపురంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



తక్కువ కాలంలో వందల మందికి గ్రూప్ వన్ ఉద్యోగాలు ఇచ్చి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రికార్డు సృష్టించిందని, ఇది ఒక చారిత్రాత్మక ఘట్టమని డిప్యూటీ సీఎం అన్నారు. పది సంవత్సరాలు పరిపాలించిన వారు ఒక్కసారి కూడా గ్రూప్ వన్ ఉద్యోగాలు భర్తీ చేయలేదు, గత ప్రభుత్వ పెద్దలు గ్రూప్ వన్ నియామకాలపై తప్పుగా మాట్లాడి కోర్టు దాకా తీసుకువెళ్లారని అన్నారు. పారిశుద్ధ కార్మికులు, పంచర్లు వేసుకునే వారి బిడ్డలు, పేద రైతులు, రోజువారి కూలీల బిడ్డలు కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదిస్తే వారి కష్టాన్ని అవహేళన చేసే విధంగా కొద్దిమంది మాట్లాడటం బాధాకరంగా ఉంది అన్నారు. చేసిన పనులు చెప్పుకునే సాంప్రదాయం కాంగ్రెస్ ప్రభుత్వాలకు లేదు పనులు చేసుకుంటూ ముందుకు పోవడమే తెలుసు కానీ కొన్ని ప్రభుత్వాలు ఏమి చేయకుండానే ప్రచారాలతోనే బతికేస్తాయి అన్నారు. ఏమి చేయకుండానే అన్నీ చేసినట్లు భ్రమలు కల్పించి ప్రజలను ఆ భ్రమల్లో ఉంచి అన్నీ పూర్తి చేశామని ప్రచారం చేసుకుంటారని వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు ఇస్తుంటే ఒంటరి చిన్న గది ఎవరికి సరిపోతుంది, అల్లుడు వస్తే ఎట్లా మేం అధికారంలోకి వస్తేడబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని పెద్దమనిషి చెప్పడంతో ప్రజలు నమ్మి అధికారం కట్టబెట్టారు అని అన్నారు. 10 సంవత్సరాల పాటు శాసనసభలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల గురించి అడిగితే కట్టకుండానే, పంచకుండానే 90 శాతం ఇల్లు పంపిణీ చేశావని ప్రకటనలు చేశారు, దళితులకు మూడెకరాల భూమి పంపిణీ చేశామని చెప్పుకున్నారని వివరించారు. ప్రజల దీవెనతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం వాళ్లలాగా లేదు అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలోపే పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి 70 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం, గ్రూప్ వన్ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసి నియామకం చేపట్టామని తెలిపారు. ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇల్లు నేర్పిస్తాం అంటే నోరు వెళ్ళబెట్టారు. సంవత్సరాల కాలంలోనే సర్వే చేసి నిజమైన పేదలకు ఇల్లు నిర్మిస్తున్నాం. మొదటి దశలో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 22, 500 కోట్లు ఖర్చు చేస్తున్నవని తెలిపారు. రాష్ట్రంలో ఇల్లు లేని పేద కుటుంబం ఉండరాదు అనేది మా ప్రభుత్వ ఆలోచన అన్నారు. రాజకీయాలకు అతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తుంటే అభినందించాల్సింది పోయి సక్రమంగా జరగడం లేదంటూ ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి అన్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు రాష్ట్రాల్లోని ప్రతి కుటుంబం బాధ్యత మాదే అని డిప్యూటీ సీఎం అన్నారు. పేదలకు జరిగే మేలును రాజకీయ పార్టీలు తమ ఉనికి కోసం అడ్డుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఉండాలి ప్రజా సమస్యలపై మాట్లాడాల్సిందేనని కానీ జరిగే పనిని జరగడం లేదు అన్నట్లు ప్రచారం చేసి గందరగోళం సృష్టించవద్దు అన్నారు. 100 పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలి లేదంటే పాదయాత్ర చేస్తామని మధుర పట్టణంలో ఓ పెద్దాయన ప్రకటించారు. ప్రకటన చేసే ముందు వారికి కనీసం తెలియాలిగా 100 పడకల ఆసుపత్రి ప్రారంభించి సంకలు గుద్దుకుంటే కాదు నిధులు కేటాయించాలి టెండర్లు విలవాలి స్టాఫ్ ను రిక్రూట్మెంట్ చేయాలి అప్పుడే రోగులకు మేలు జరుగుతుంది పనులు పూర్తి చేయకుండా ఆసుపత్రిని ప్రారంభించడం సరే ఇది కాదు అన్నారు. ఉప ముఖ్యమంత్రి హోదాలో ప్రతిరోజు రాష్ట్రంలో నేను ఎన్ని పనులు చేస్తానో మధుర నియోజకవర్గం లో దశాబ్ద కాలంగా నిలిచిపోయిన పనుల పూర్తికి అదే రీతిలో కష్టపడతానని అన్నారు. మధుర నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం ప్రతి రోజు ఒక గంట సమయం కేటాయించి సమీక్షించి ఆ తర్వాతే నిద్రపోతాను. మధుర నియోజకవర్గంలో చేపట్టిన పనులు ఎక్కడిదాకా వచ్చాయి ఎక్కడ నిలిచిపోయాయి కారణాలు ఏంటో తెలుసుకొని పూర్తి చేసేందుకు ప్రత్యేకంగా అధికారులను నియమించాను, వారితో ప్రతిరోజు సమీక్షిస్తుంటాను అని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా మధురి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో ఉప ముఖ్యమంత్రి కాగానే మధురలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి అభివృద్ధి చేసుకుందాం ఎన్నికల అప్పుడు ఎవరి సిద్ధాంతాలు వాళ్ళు చెప్పుకొని ప్రజలను ఓట్లు అడుగుదామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు జరుగుతాయి ఇది కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం అందుకే ఈ దేశానికి కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రాన్ని తీసుకురాగలిగింది అన్నారు. ఇతర పార్టీ నాయకులు చెప్పేది ఒకటి చేసేది మరొకటి కానీ మధిర ఎమ్మెల్యే ఏది చెప్తాడో అదే చేస్తారు అని నారాయణపురం ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. మధుర నియోజకవర్గానికి ఘనమైన చరిత్ర ఉంది. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, గ్రంథాలయ ఉద్యమం వంటి వాటికోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప చరిత్ర మధుర కి ఉంది ఈ నియోజకవర్గం ఆశామాషి నియోజకవర్గం కాదు అన్నారు. అనేకమంది నవ యువకులు ప్రాణత్యాగం చేయడంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకుపోతుందని తెలిసి కూడా తెలంగాణ ప్రజల డిమాండ్ ను అర్థం చేసుకొని అవసరమైన బలం లేకున్నా సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు.

మిగతా 8లో..



## తెలంగాణలో ఉన్నది జాయింట్ వెంచర్ ప్రభుత్వం

### బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

తెలంగాణలో ఉన్న ది బిజెపి కాంగ్రెస్ జాయింట్ వెంచర్ ప్రభుత్వమని.. నల్లమల్ల పులినని చెప్పుకునే రేవంత్ రెడ్డి.. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తుతో కృష్ణా నీళ్లను పాలమూరుకు రాకుండా అడ్డుకునే కుట్ర చేస్తుంది. దాన్ని అడ్డుకునే ధైర్యం సీఎం రేవంత్ రెడ్డికి ఉందా అని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ప్రశ్నించారు. ఆదివారం అచ్చంపేటలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అ చ్చంపేట జనగర్జన బహిరంగ సభ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే, పార్టీ అచ్చంపేట నియోజకవర్గ సమన్వయకర్త మర్రి జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభకు కేటీ రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన రేవంత్ రెడ్డి రోజుకు మాట మాట్లాడుతున్నారు. ఒక రోజు పేద రైతు కుటుంబానికి చెం దిన వ్యక్తి సీఎం అయితే కేసీఆర్‌కు నచ్చడం లేదని.. మరోసారి మా తాత పోలీస్ పటేల్, మాది చాలా పెద్ద కుటుంబమని చెప్తున్నాడు. ఆయన చూస్తే అతనిలో ఒక అపరిచితుడు ఉన్నాడని అనిపిస్తుంది. పొద్దున రాము, సాయంత్రం రేమో.. ఇలా ఒక్కరోజులో రెండు విధాలుగా వ్యవహరిస్తున్నాడు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన అచ్చంపేట గడ్డ నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర ఆరంభం చేస్తున్నాము. రాష్ట్ర ప్రజలు రాబోయే స్థానిక సం స్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వాళ్లకు తగిన బుద్ధి చెప్తారని నమ్మకం ఉందనీ ధ్వజమెత్తారు. కర్ణాటక ప్రభుత్వం కృష్ణా నదిపై రూ. 70 వేల కోట్లు ఖర్చు చేసి ఎత్తు పెంచి.. కృష్ణా జలాలను కిందికి రా కుండా కుట్ర చేస్తుంది. దీనివలన పాలమూరు, నల్గొండకు నీళ్లు రాకుండా అడ్డుకుంటే సీఎం ఏం చేస్తున్నాడని నిలదీశారు. ప్రభుత్వం ప్రజలకు ఇవ్వాల్సిన హామీల బకాయి గురించి. కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికీ పంచబోతున్నామని తెలిపారు. కేవలం మహాలక్ష్మి పథక కింద ఒక్కో ఆడబిడ్డకు రూ. 55 వేల బకాయి ఉందన్నారు. రైతుబంధు కెసిఆర్ ఉన్నప్పుడు నాట్లప్పుడు.. రేవంత్ రెడ్డి ఉంటే ఓట్లు పడుతుందని ఆరోపించారు.

TIMES OF VARTHA (29-09-2025)MAH_times of varha main (13-2).qxd 9/29/2025 6:08 AM Page 2



## దుర్గామాత సన్నిధిలో అన్నప్రసాదం

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్ కాలనీలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఫ్రెండ్స్ యూత్ ఫెడరేషన్, శివసేన యూత్ సమైక్యంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో భాగంగా హిందుత్వసేన ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో అమ్మవారి భక్తులు, కాలనీవాసులు, మహిళలు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అధ్యక్షుడు గిరెడ్డి శివారెడ్డి మాట్లాడుతూ "ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా భక్తుల సహకారంతో అన్నప్రసాదాన్ని విజయవంతంగా నిర్వహించాం. ఇలాంటి కార్యక్రమాల ద్వారా భక్తులందరికీ అమ్మవారి కృప లభిస్తుందని విశ్వసిస్తున్నాం" అన్నారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ ఫెడరేషన్ సభ్యులు, శివసేన యూత్, హిందుత్వసేన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## సైదులు కుటుంబాన్ని పరామర్శించిన గౌడ సంఘం

### హాజరైన మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



ఐ న్యూస్ రిపోర్టర్ అండెం సైదులు తండ్రి వెంకటయ్య దశదిన కర్మ కు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మార్కెట్ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్, గౌడ సంఘ నాయకులు వెంకటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించినారు. తదనంతరం సైదులు కుటుంబీకులను పరామర్శించి మనోధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పులుసు వెంకన్న గౌడ్, తుంగతుర్తి మాజీ ఎంపీపీ గుండ గాని కవిత రాములు గౌడ్, తుంగతుర్తి గౌడ సంఘం అధ్యక్షులు తునికి సాయిలు గౌడ్, మద్దిరాల గౌడ సంఘం నాయకులు రేసు వెంకన్న గౌడ్, తిరుమలగిరి గౌడ సంఘం నాయకులు ఆకుల వీరయ్య గౌడ్, ఉపేందర్ గౌడ్,బత్తుల యుగేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపద సమయంలో ఆపన్న హస్తం అందించిన ఆటో యూనియన్ సభ్యులు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్




బిక్కనూర్ పట్టణ కేంద్రంలో గత వారం క్రితం ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న బత్తుల నాగరాజు ఆరోగ్యం బాగలేక మృతి చెందడం జరిగింది. ఆర్థికంగా అన్ని రకాలుగా పెద్ద దెబ్బ తగిలిన అతని కుటుంబానికి సిద్దరమేశ్వర ఆటో యూనియన్ సభ్యులు అండగా నిలిచారు. యూనియన్ తరపున రూ.21,600లు సహాయం అందించి ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచారు. ఎంతో కలివిడిగా ఉండే తమ సభ్యుడు స్నేహితుడు తమ మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమణి ఆ కుటుంబానికి పుడ్చలేని లోటు అని తెలిపారు. నాగరాజుతో గల బంధాన్ని గుర్తు చేసుకొని ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వారికి తోడుగా లక్ష్మి రైస్ మిల్ వారు 25 కిలోల ధాన్యం బస్తా అందించారు.

## కెనడా దేశంలో బతుకమ్మ పండుగ

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్

కామారెడ్డి జిల్లాతో పాటు తెలంగాణ వివిధ గ్రామాలకు చెందిన తెలుగు కుటుంబాలు కెనడా టొరంటోలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించాయి. ఒంటారియోలోని 150 గ్రేడ్ హాల్ వేదికగా ఆవాసం ఏర్పరిచిన ఈ వేడుకలో మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో తళుక్కుమని, పూల బతుకమ్మలతో ఆడి పాడి ఊరట పొందారు. ఫిజియోథెరపీ డాక్టర్, సాహితి వైద్య కుటుంబం సహా అనేక మంది తెలుగు వర్గాలు పాల్గొని పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచారు. తెలంగాణ సంప్రదాయ వంటకాలు, పాటలు, నృత్యాలతో వేదిక కళకళలాడింది.





## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకి ప్రతీక బతుకమ్మ పండుగ..

### అంబరానింటిన బతుకమ్మ సంబరాలు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)




బతుకమ్మ పండుగ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ సతీమణి తో కలిసి పాల్గొని గౌరమ్మ కి పూజ నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి మన తెలంగాణ లోనే వుందని,మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను అలకరించి గుమ్మడి బొడ్డెమ్మ, పసుపు గౌరమ్మ కొలువు దీరగా బతుకమ్మ చుట్టూ మహిళలు పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ ఆడబిడ్డలు వైభవంగా బతుకమ్మ పండుగ చేయటం కనువిందుగా ఉందన్నారు. ప్రజలందరూ ఆనందంగా నవ్వుతూ, సుఖ సంతోషాలతో జీవించాలని కలెక్టర్ ఆకాక్షించారు. కలెక్టరెట్ మహిళా ఉద్యోగులతో కలిసి కలెక్టర్ సతీమణి బతుకమ్మ ఆడినారు. కలెక్టరెట్ ప్రాంగణం అంత బతుకమ్మ ఆడుతూ పాటలు పాడటంతో వేడుకలు అంబరాన్ని అంటాయి. బతుకమ్మ వేడుకలలో మొదటి బహుమతి మహిళ, శిశు సంక్షేమ శాఖ కు, ద్వితీయ బహుమతి డి ఆర్ డి ఏ శాఖ కు, తృతీయ బహుమతి ఐ డి ఓ సి (డి ఎం హెచ్ ఓ, ట్రెజరి, బాల సదన్, రెవిన్యూ ) సిబ్బం ది కి , ప్రత్యేక బహుమతి టి ఎస్ ఎస్ కళాకారులకు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, డి డబ్ల్యూ ఓ దయా నందరాణి, డి సి ఓ పద్మ, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడే సద్దుల బతుకమ్మ ప్రత్యేకత!

### కవి, లెక్చరర్ వైద్య. శేషారావు

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్



తెలంగాణకే ప్రత్యేకమైన ప్రకృతి పండుగ బతుకమ్మ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి తొమ్మిది రోజులు జరుపుకునే ఈ పండుగ దసరాకి ముందు ఒకటి రెండు రోజుల తేడాతో వస్తుంది. గత వెయ్యి సంవత్సరాలుగా తెలంగాణ ప్రజలు బతుకమ్మను గౌరిదేవిగా పూజిస్తూ వస్తున్నారు.

### ఉద్యమంతో బతుకమ్మకు గుర్తింపు

తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మకు ప్రత్యేక స్థానమొచ్చింది. ఒకప్పుడు రెడ్డి, కాపు, కుర్మీ మొదలైన కులాల వారీగా వేరు వేరుగా జరుపుకునే పండుగ ఇప్పుడు అందరి బతుకమ్మగా మారింది. బడుగుల బతుకమ్మకు గుర్తింపు తీసుకొచ్చింది విమలక్క వంటి నాయకత్వం. ఉద్యమ ఫలితంగా బతుకమ్మ రాష్ట్ర పండుగగా ఘనంగా జరుపుకుంటున్నారు.

### పండుగ ఉత్సాహం

బతుకమ్మ రోజుల్లో మహిళలు లిలిచింతపండు పులుపు సద్ది, కరియలు, కొబ్బరి సద్దిలిలి వంటి ఐదు రకాల సద్దులు సిద్ధం చేస్తారు. అష్టమి రోజు గ్రామమంతా కలిసి చెరువులో బతుకమ్మ నింపి, ముత్తైదువులు వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటారు. పెళ్లైన కూతుళ్లను ఇంటికి ఆహ్వానించి చీర సారె కడతారు.

### ఆధునిక బతుకమ్మ

గతంలో భక్తిశ్రద్ధలతో ఆడిన బతుకమ్మ నేడు డీజే పాటలకు తాళం వేసుకుంటూ ప్రత్యేక ఆకర్షణగా మారింది. తెలంగాణ ఏర్పడ్డాక ప్రభుత్వం చీరల పంపిణీ చేస్తూ, తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది.

### బతుకమ్మ సందేశం

ప్రకృతికి మనం అప్పగించవలసిన కృతజ్ఞతను గుర్తు చేస్తుంది బతుకమ్మ. ఆరోగ్యం, ఐశ్వర్యం, ఉద్యమ చైతన్యం, సంస్కృతిని కలిపిన బతుకమ్మ సామాజిక అసమానతలను తొలగించి సమాజాన్ని ఏకత్వానికి చేర్చింది.

## పలువురి ఆత్మీయులను పరామర్శించిన ఎమ్మెల్యే పోచారం



టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం నసరుల్లాబాద్ మండలంలో పలు కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. నాచుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు కుమారుడు రాజశేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, పోచారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు. అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సాయిలు సోదరి కూతురు సుజాత మృతి పట్ల సంతాపం తెలుపుతూ బంధువులను ఓదార్చారు. అలాగే నసరుల్లాబాద్ మండలం కామిశెట్టిపల్లి సీనియర్ నాయకులు మంగలి రఘునాథ్ ఇటీవల మరణించగా, ఆయన కుటుంబ సభ్యులను కలుసుకుని సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో నసరుల్లాబాద్ మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఎమ్మెల్యే పోచారానికి తోడుగా ఉన్నారు.

## దుర్గామాత మండపాన్ని దర్శించుకుని మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త ౧- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలంలోని వీరపూర్ గ్రామంలో ఆదివారం నాడు దుర్గామాతర మండపాని దర్శించుకుని, మిర్జాపూర్ సొసైటీ అధ్యక్షులు రాంబాబు కూతురు, మాజీ సొసైటీ అధ్యక్షులుచిట్టిబాబు ఈ మధ్యకాలంలో గాయపడిన విషయం తెలుసుకొని వారిని పరామర్శించిన మాజీశాసనసభ్యులు బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి. వారివెంటనియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఉన్నారు.



## శ్రీ కోట దుర్గమ్మ ఆలయం వద్ద ఉచిత వైద్య శిబిరం



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

శ్రీ కోట దుర్గామాతలయం కోటగల్లి బాన్సువాడ వద్ద ఉచిత ఆరోగ్య శిబిరం శ్రీకృతి హాస్పిటల్ డాక్టర్ సాయిలు మన్నె ఎంబిబిఎస్, ఎండి, డాక్టర్ సౌజన్య చర్మవ్యాధి నిపునులు వారిచే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఉచిత మందులు ఇవ్వడం జరిగింది. వీరి కుటుం బానికి అమ్మవారిఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరు తున్నాం. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, కాలనీవాసులు, అమ్మవారి భక్తులు, హిందూ బంధువులు, తదితరులు, పాల్గొన్నారు.

## రకరకాల పువ్వులకు బలే డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



రకరకాల పూలకు మార్కెట్లో బలే డిమాండ్ పేర్కపోయింది. బతుకమ్మ పండగ దసరా పర్వదినాలను పురస్కరించుకొని వ్యాపారులు పువ్వుల రేట్లును ఒక్కసారిగా పెంచేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో గనుక పువ్వులతో పాటు తంగేడు పువ్వు దొరకకపోవడంతో పలు గ్రామాల నుంచి పలువురు వాటిని తీసుకువచ్చి అధిక ధరలకు అమ్ముతున్నారు. వాటిని ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. ఇతర పువ్వులు కూడా మార్కెట్లో రేటు ఒక్కసారిగా పెరిగిపోయింది.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
29-09-2025
3

## రోడ్డు.. మృత్యు రహదారి!

### అధ్వానంగా మారిన చందూరు రోడ్డు...

**టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ**

బాన్సువాడ నియోజకవర్గం చందూరు మండల కేంద్రంలోని బస్టాండ్ నుంచి గ్రామంలోకి వెళ్లే రహదారి, అలాగే లక్ష్మాపూర్ గ్రామానికి వెళ్లే మార్గం దారుణ స్థితికి చేరింది. వర్షాకాలంలో మొరంవేసి వదిలేయడంతో రోడ్డు బురదమయమై, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. "మృత్యు రహదారి"గా మారిన ఈ రోడ్డుపై ప్రతిరోజూ వాహనాలు జారిపడి ప్రమాదాలకు గురవుతున్నాయి. ఏళ్లుగా "రహదారి బాగు చేస్తాం" అని నాయకులు హామీ ఇస్తున్నా, ప్రజల కలలు కలగానే మిగిలిపోయాయి. చందూరు బస్టాండ్ నుంచి లక్ష్మాపూర్ రోడ్డుకు ప్రభుత్వం 16 కోట్లు మంజూరు చేసినా,గవర్నమెంట్ మారడంతో ఆ నిధులు వెనక్కి వెళ్లిపోయాయి. దీంతో గ్రామ ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. మరోవైపు, బస్టాండ్ నుంచి గ్రామం వైపు ఒక కిలోమీటరు రహదారికి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేశారు. అండర్‌డ్రైనేజ్ పనులు మొదలుపెట్టినా వర్షాలతో ఆ పనులు నిలిచిపోయాయి. ఆ రహదారి పూర్తిగా పాడై



పోయి, వాహనదారులు, పాదచారులు భయంతో ప్రయాణం చేస్తున్నారు. ప్రమాదాలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. వెంటనే శాశ్వత పరిష్కారం చూపించాలని స్థానికులు ప్రభుత్వాన్ని, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

### టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించిన ఎంపీ ఈటెల, రాజేశ్వర్ రావు..

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**



కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్ బి కాలనీ ధనలక్ష్మి సెంటర్ లో టిఫిన్ కొట్టును మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు, బాలాజీ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోపి ఆహ్వానం మేరకు టిఫిన్ కొట్టు ప్రారంభోత్సవం పాల్గొని రిబ్బన్ కట్ చేసి హెూటల్ ను ప్రారంభించారు వారి ఆహ్వానాన్ని మన్నించి ప్రారంభోత్సవం లో పాల్గొన్నందుకు ఈటల రాజేందర్ కి వడ్డేపల్లి రాజేశ్వరరావు కి టిఫిన్ కొట్టు వారు ఘన స్వాగతం పలికి సన్మానించారు, అనంతరం వారు మాట్లాడుతు ప్రజలతో సన్నిహితంగా మమేకమవుతూ చిన్న వ్యాపారాలను ప్రోత్సహించడం సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. చిన్నతరహా వ్యాపారస్తులు, కస్టమర్లకు నాణ్యత పాటించి స్వచ్ఛమైన ఆహారాన్ని అందించాలని అలాగే హెూటల్ యజమానులు కష్టపడి శ్రమించి ముందుకు సాగి స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చిన్న, మధ్యతరహా వ్యాపారాలను ప్రోత్సహించడానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఈ సందర్భంలో గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

### ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్**

బిక్కనూరు మండల కేంద్రంలో పాటు పలు గ్రామాలలో దేవిశరన్న రాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మండలంలోని కాచాపూర్‌లో గల మార్కండేయ మందిరంలో ప్రతిష్టించిన అమ్మవారికి ప్రధాన పూజారి విట్టల్ ఆధ్వర్యంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి మహిళలు ఓడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి కుటుంబానికి ఉండాలని వేడుకున్నారు.

### నేతలు ఏలిన.. గ్రామానికి మొండి చెయ్యి..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ నియోజకవర్గం నసుల్లాబాద్ మండలం హాజీపూర్ గ్రామపంచాయతీలోని రాజేశ్వర్ తాండకు వెళ్లే రోడ్డు భారీ వర్షాలకు కొట్టుకుపోయి గుంతలుగా మారింది. ఈ మార్గంలోవెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు వాపోయారు. ఇదే గ్రామం నుంచి గతంలో రెండు పర్యాయాలు ఉమ్మడి బీర్కూరు మండలానికి జడ్పిటిసిలుగా ఇద్దరు నేతలు పనిచేసినప్పటికీ కనీసం ఈ తాండకు 500 మీటర్ల సిసి రోడ్డు ను వేలేకపోయారని విమర్శిస్తున్నారు.

### ఘనంగా అట్ల బతుకమ్మ...

**ఊరు వాడ, పల్లె పట్టణంలో అంగరంగ వైభవంగా అట్ల బతుకమ్మ....**

**టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ**



ఎంగిలి బతుకమ్మతో ప్రారంభమైన బతుకమ్మ సంబరాలు ఆదివారం అట్ల బతుకమ్మతో అంగరంగ వైభవంగా ముగిశాయి. తెలంగాణ సంస్కృతి ప్రతీకగా, పూల పండుగగా పేరుగాంచిన బతుకమ్మను రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకున్నారు. బాన్సువాడ, బీర్కూర్, నసరుల్లాబాద్, కోటగిరి, రుద్రూర్, పోతంగల్, బోధన్, నవీపేట్, ఆర్మూర్, నిజామాబాద్, జానకంపేట, బిక్కనూర్, ఎల్లారెడ్డి, వేల్పూర్, మాచారెడ్డి, లింగంపేట్, నాగిరెడ్డిపేట్, నిజాంసాగర్, పిట్లం, పెద్దకొడబగల్, జూకల్, మద్నూర్ మండలాలతో పాటు జిల్లాలోని ప్రతి గ్రామంలోనూ మహిళలు, బాలికలు, యువతులు సమూహాలుగా బతుకమ్మలను సమర్పించారు. ఇళ్ల వాకిట్లలో పూలతో బతుకమ్మలను అలంకరించి, గుమ్మడి గుడి పెట్టి, సాంప్రదాయ గీతాలు పాడుతూ, కోలాటాలు ఆడి ఆనందోత్సాహాలతో మునిగిపోయారు. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ పాల్గొనడంతో వేడుకలు పండగ వాతావరణాన్ని సృష్టించాయి. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత బతుకమ్మను అధికారిక రాష్ట్ర పండుగగా జరుపుతున్న విషయం తెలిసిందే. ఈ పూల పండుగకు ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణవారు విశిష్ట గుర్తింపు తెచ్చారు. ఎంగిలి బతుకమ్మతో మొదలైన సంబరాలు.. అట్ల బతుకమ్మ, సద్దుల బతుకమ్మలతో ముగియడం సంప్రదాయం.

### మాల సంఘాల జేఏసీ సదస్సులో ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి..

**టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ**



హైదరాబాద్ లకడికాపూల్‌లో ఆదివారం మాల, మాల అనుబంధ కుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి విస్తృత సదస్సు ఘనంగా జరిగింది. జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో కామారెడ్డి జిల్లా ఆలిండియా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు గైని రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గైని రవి మాట్లాడుతూ "రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ పేరుతో మాలలు, మాల అనుబంధ కులాలకు తీవ్రమైన అన్యాయం జరిగింది. రోస్టర్ విధానంలోనూ అన్యాయం జరిగిందని స్పష్టంగా బయటపడింది. ఈ పరిస్థితిలో అన్ని రాజకీయ పార్టీలు మాలలకు తగిన న్యాయం చేయాల్సిన అవసరం ఉంది" అన్నారు. చైర్మన్ చెరుకు రామచందర్ మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా మాల సంఘాల జేఏసీ తరఫున అన్ని పార్టీలకు వినతి పత్రాలు అందజేశాం. త్వరలో మా డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాం" అని స్పష్టం చేశారు.

### స్వదేశీ వస్తువులను ఉపయోగిద్దాం.. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సాహిద్దాం

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

భారత ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు స్వదేశీ వస్తువులను ఉపయోగిద్దాం – స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సాహిద్దాం అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 126వ మాన్ కీ బాత్ కార్యక్రమాన్ని సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంఠేశ్వర్ మండల బిజెపి నాయకులతో కలిసి అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రధానమంత్రి నరేంద్రమోదీ జాతీనీ ఉద్దేశించి గొప్ప సందేశంతో పాటు ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారన్నారు. దేశ ప్రజలందరు స్వదేశీ వస్తువులను ఉపయోగిస్తూ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని మాన్ కీ బాత్ వేదికగా ప్రధానమంత్రి దేశ ప్రజలకు పిలుపునిచ్చారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మేడ్ ఇన్ ఇండియా మేక్ ఇన్ ఇండియా నినాదంతో దేశియా ఉత్పత్తులను ప్రోత్సాహిస్తూ సహకారం అందించడం జరుగుతుంది అన్నారు. భారతీయ మహిళలు తమ నారీ శక్తితో వివిధ రంగాలలో చూపిస్తున్న ప్రతిభను ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకునేలా ఎదగడం గర్వకారణం అన్నారు. నేవీ, ఎయిర్, రక్షణ త్రివిధ రంగాలతో పాటు గ్రామీణ స్థాయి మహిళలు సైతం చిన్న చిన్న కుటీర పరిశ్రమలతో అభివృద్ధిని సాధిస్తున్నారని తెలియజేసారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్ఎస్ఎస్ చేసిన సేవలను ప్రధాని గుర్తు చేయడం జరిగిందని అన్నారు. డాక్టర్ కేశవ బలిరామ్ హెగ్డేవర్, గురూజీల స్ఫూర్తితో వారి ఆశయాలకు ఆకాంక్షాలకు అనుగుణంగా జాతీయ పునః నిర్మాణమే లక్ష్యంగా స్వయంసేవకులు పని చేయడం జరుగుతుందని అన్నారు. హిందువుల ఆరాధ్య దైవం శ్రీరాముని చరిత్రను ఆయన గొప్పతనాన్ని వాల్మీకి రాసిన రామాయణం సమస్త మానవాళికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అయోధ్య రామ మందిర పునః నిర్మాణంతో హిందువులు చిరకాల స్వప్నం నెరవేరిందని గుర్తు చేసారు. దేవి నవరాత్రులు, దీపావళి కానుకగా మోదీ దేశ ప్రజలకు గొప్ప బహుమతిగా జీఎస్టీ తగ్గింపులు చేసారని అన్నారు. ఇది పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరటను ఇచ్చే విదంగా ఉందని అన్నారు. ప్రముఖ లలిత కళ రంగాలలో పేరు పొందిన వారికీ ప్రోత్సాహంగా పద్మశ్రీతో గుర్తింపు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రముఖ గాయిని లత మంగేష్ కు నివాళులు అర్పించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల లక్ష్మీనారాయణ, జిల్లా సెక్రెటరీ జ్యోతి, మండల అధ్యక్షులు, శక్తి కేంద్ర చార్జిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### కుటుంబ సంబంధాలను నిలిపే అరుదైన సంస్కృతి 'బతుకమ్మ'

**తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్**


**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్**



బతుకమ్మ కుటుంబ సంబంధాలను చిరకాలం నిలిపే అరుదైన సంస్కృతి అని, అది కేవలం తెలంగాణకే సొంతమని ప్రముఖ కవి, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతి సమావేశం మందిరంలో జరిగిన ప్రసిద్ధ పరిశోధకురాలు, రచయిత్రి, తెలంగాణ ఉద్యమకారిణి డాక్టర్ దేవకీదేవి వెలువరించిన "బతుకమ్మ" కుటుంబ సంబంధ గేయాలు పుస్తకావిష్కరణ సభలో ఆయన మాట్లాడారు. సమాజంలోన అనేక అనుబంధాలు, మనిషి జీవితంలోని అనేక దశల రహస్యాలను బతుకమ్మ పాటలు తెలియజేస్తాయని, ఆ పాటలన్నింటిని ఒక చక్కని విభజనతో బతుకమ్మ పుస్తకం రూపొందించిన డాక్టర్ దేవకి దేవి తెలంగాణ సమాజానికి విలువైన పుస్తకాన్ని అందించారని, ముందు తరాలకు కరదీపికగా ఉపయోగపడుతుందని అభివర్ణించారు. ప్రసిద్ధ సాహిత్య చరిత్ర పరిశోధకుడు డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షత వహించిన ఈ సభలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ప్రముఖ రచయిత్రి జూపాక సుభద్ర, సీనియర్ జర్నలిస్ట్ పరిశోధకుడు డాక్టర్ ఉడయవర్లు, ప్రముఖ సాహితీవేత్త పైడిమర్రి గిరిజ, డాక్టర్ కాంచనపల్లి, కందుకూరి శ్రీరాములు, సూరారం శంకర్, కళ్లెం నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జగదంబ మాతకు ముక్కుపుడక సమర్పించిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి దంపతులు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / డిచ్పల్లి**



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి దంపతులు ఆదివారం రోజు డిచ్పల్లి మండలం సాంపల్లి తాండాలోని జగదంబ మాత, సేవాలాల్ మహారాజ్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గతంలో సాంపల్లి తండావాసులు సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధిస్తే జగదంబ మాతకు ముక్కుపుడక, ఒడిబియ్యం సమర్పిస్తామని మొక్కుకోగా, ఆ మొక్కును ఎమ్మెల్యే దంపతులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూ సాంపల్లి తండాకు కావాల్సిన నిధులు కేటాయిస్తానని, ఇప్పటికే మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. పాఠశాల ప్రహరీగోడ, మహిళా సంఘాల భవనం, అంగన్వాడి భవనం నిర్మాణం కోసం కృషి చేస్తున్నానని హామీ ఇచ్చారు. మహిళలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, పంట రుణ మాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తోందని వివరించారు. మంచి పని రిజర్వాయర్ పాత డిజైన్ ప్రకారమే జీవో త్వరలో వస్తుందని తెలిపారు. బిజెపి, టీఆర్ఎస్ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని విమర్శిస్తూ స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42%, ఎస్టీలకు 10%, ఎస్సీలకు రిజర్వేషన్ కల్పించిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి వినోదిని రెడ్డి, మండల అధ్యక్షుడు అమృతపూర్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు కంచెటి గంగాధర్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### భగత్ సింగ్ జయంతి.. యుఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అవయవ దాన నమోదు కార్యక్రమం

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ వారి సహకారంతో భగత్ సింగ్ 118వ జయంతి పురస్కరించుకొని అవయవ దాన నమోదు కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖిలభారత అవయవ, శరీర దాతల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల గంగాధర్, యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరి మాట్లాడుతూ షాహిద్ భగత్ సింగ్ 197 సెప్టెంబర్ 28 ప్రస్తుత పాకిస్థాన్లోని లాహోర్ లో విద్యావతి కిషన్ సింగ్ దంపతులకు జన్మించాడని, అతి చిన్న వయసు నుంచే దేశం పట్ల, సమాజం పట్ల బాధ్యత కలిగిన భారతీయుడుగా భగత్ సింగ్ జీవనం కొనసాగిందని, దేశ స్వాతంత్రం కోసం పిన్న వయస్సులోనే ఉరికంబాన్ని సైతం హేళన చేస్తూ ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు భగత్ సింగ్ అని కొనియాడారు. ఇలాంటి మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు, యువకులు అందరూ కూడా సమాజంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడం కొరకు ముందుకు రావాలని, అందులో భాగంగా యుఎస్ఎఫ్ విద్యార్థి సంఘం భగత్ సింగ్ ఆశయా సాధనలో ముందుకెళ్తూ భగత్ సింగ్ జయంతి పురస్కరించుకొని అవయవ దానం లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్, అవయవ దాన సంఘం వారి సమక్షంలో మరణించినా జీవించండి అనే నినాదంతో 10 మంది యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు అవయవ దాన ప్రతిజ్ఞ చేస్తూ ప్రభుత్వ అవయవదాన నమోదు పోర్టల్ లో నమోదు చేసుకున్నారని తెలియజేశారు. అలాగే విద్యార్థులు యువకులందరూ కూడా అవయవ దానం చేయడానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు పోషమైన మహేష్, లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ జిల్లా నాయకులు ఉదయ్ సూర్య భగవాన్, యుఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వేణు, గణేష్, అభిషేక్, సాయి చరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఆ మండలం పైనే అందరి దృష్టి...!

- రిజర్వేషన్ల తీరుతో తాలుమారైన జెడ్పీ స్థానాలు
- జడ్పీ స్థానాలపై ఆశపడ్డ వారికి అందని ద్రాక్షలా మారింది..

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి
(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి సూర్యాపేట జిల్లా పరిషత్ పీఠం రిజర్వేషన్‌లలో భాగంగా బీసీ జనరల్‌కు మారడంతో తుంగతుర్తి నియోజకవర్గంలో రాజకీయాలు ఊహించని స్థాయికి మారాయి. ఇప్పటికే ఈ పీఠంపై కూర్చోవడానికి నియోజకవర్గం నుండి ప్రముఖ నేతలు ఆశపడ్డారు. అయితే ఆయా మండలాల్లో రిజర్వేషన్ల ప్రకారం ఆశావాదులకు అనుకూలంగా జడ్పిటిసి స్థానం కలిసి రాలేదు. చివరికి అనుకూలమైన ఇతర మండలాలపై దృష్టి సారించారు. నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం మండలం జనరల్ మహిళ, మద్దిరాల ఎస్సీ జనరల్, నూతనకల్ ఎస్సీ మహిళ, నాగారం బీసీ జనరల్, తిరుమలగిరి, తుంగతుర్తి మండలాలు ఎస్టీ జనరల్‌కు కేటాయించబడ్డాయి. అయితే జడ్పీ పీఠాన్ని ఆశించే నాయకుల్లో మహిళలైతే బీసీ మహిళ, అన్ని వర్గాల వారైతే బీసీ జనరల్ నుండి పోటీ చేయాల్సి ఉంటుంది. అయితే జిల్లాలో ఇలాంటివి పలు మండలాలు ఉన్నాయి. అయితే పక్క మండలాల నుండి పోటీ చేయాలంటే కొంత కష్టమే. ఈ లెక్కన సొంత నియోజకవర్గంలోని కలిసి వచ్చే మండలం నుండి జడ్పిటిసిగా పోటీచేయాలనే పట్టుదలతో ఉన్నారు. ఈ లెక్కన తుంగతుర్తి నియోజకవర్గానికి వచ్చేసరికి బీసీ జనరల్‌గా ఉన్న నాగారం, జనరల్ మహిళగా ఉన్న జాజిరెడ్డి గూడెం మండలాల నుండి మాత్రమే ఆశావాదులు పోటీ చేయాల్సి ఉంటుంది. అయితే మొదటి నుండి ఈ పీఠంపై కూర్చోవాలని తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న గట్టి పట్టుదలతో ఉన్నారు. ముఖ్యంగా 2019 నుండి నేటి వరకు కూడా సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. ఆయన ఉన్నతమైన పదవి ఆశిస్తూ వచ్చారు. ఈలోగా గత ఏడాది రైతు కమిషన్ సభ్యునిగా




అవకాశం రావడంతో దాన్ని తిరస్కరించారు. చివరికి పలువురి అగ్ర నేతల బుజ్జగింపులతో ఆ పదవిని చేపట్టారు. ఇప్పటికి కూడా ఆయన ఆ పదవిలో అయిష్టతతోనే కొనసాగుతూ మరో ఉన్నతమైన పదవి కోసం వెతుకులాడుతున్నారు. ఈలోగా జడ్పీ చైర్మన్ పీఠం తనకు కలిసి వచ్చే విధంగా ఉందని భావించి రంగంలో దూకారు. కాగా డిసిసి అధ్యక్షునిగా ఆయన సూర్యాపేట జిల్లాలోని పలు ప్రాంతాల్లో గుర్తింపు పొందినప్పటికీ చివరికి తన సొంత మండలమైన మద్దిరాల నుండి రిజర్వేషన్ అనుకూలంగా వస్తే పోటీ చేయాలని భావిస్తూ వచ్చారు. కానీ మద్దిరాల ఎస్సీ జనరల్ కోటాలోకి వెళ్ళింది. దీంతో చెవిటి వెంకన్న నియోజకవర్గంలోని మిగతా మండలాల దృష్టి సారించారు. తిరుమలగిరి, జాజిరెడ్డి గూడెం, తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ మండలాలు కూడా రిజర్వేషన్ల పరంగా ఆయనకు కలిసి రాలేదు. ఇక మిగిలిన మరో మండలమైన నాగారం బీసీ జనరల్‌గా మారి చెవిటి వెంకన్నకు ఆశా దీపంగా నిలిచింది. దీంతో అక్కడి నేతలను ఒప్పించుకొని పోటీ చేయాలని భావిస్తున్నారు. ఈ మేరకు నాగారం మండలం నుండి జెడ్పిటిసిగా గెలిచి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో జడ్పీ పీఠాన్ని సొంతం చేసుకునే విధంగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇది ఇలా ఉంటే తుంగతుర్తి మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు కూడా పోటీలో ఉన్నారు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో ఆమె కొనసాగుతున్నప్పటికీ తనకు తగ్గ రీతిలో పదవులు రాలేదంటూ కొంత నిరుత్సాహంగానే ఉన్నారు. అయితే చెవిటి వెంకన్న, అనురాధలు పార్టీ పరంగా ఒకే తాటిపై నడుస్తున్నారు. ఈ లెక్కన చెవిటి వెంకన్న రంగంలో ఉంటే అనురాధ పోటీకి కొంత వెనకంజ వేయచ్చనే వాదన బలంగా వినిపిస్తోంది. కాంగ్రెస్‌కి వ్యతిరేక పవనాలు వీయడంతో పాటు విజయాల పరిస్థితులు తమకు అనుకూలంగా ఉన్నాయనే ధీమాతో బీఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేయడానికి అభ్యర్థులు ముందుకు వస్తున్నప్పటికీ ఫైనల్ గా నాగారం మండలానికి చెందిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పైనే ఆధారపడి ఉంటుంది.

### నేను పోటీలో ఉంటున్న
### చెవిటి వెంకన్న యాదవ్



జెడ్పి చైర్మన్ పదవికి తాను పోటీలో ఉంటున్నానని సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు,రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న స్పష్టం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తనకు అనుకూలమైన నాగారం మండలం నుండి జడ్పిటిసి గా పోటీ చేస్తానని తెలిపారు.

## నేడు సామూహిక కుంకుమార్చన...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నెలకొల్పబడిన శ్రీ దుర్గాదేవి సన్నిధానంలో నేడు సాయంత్రం ఐదు గంటల సమయంలో సామూహిక అమ్మవారి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆదివారం సార్వజినిక్ కమిటీ అధ్యక్షులు నంద్యాల శ్యామ్,ప్రధాన కార్యదర్శి రాజుల దేవి పవన్,కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

## దుర్గాదేవి సేవా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో నెలకోల్పిన దుర్గదేవి అమ్మ వారికి సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని దుర్గాదేవి సేవా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా దుర్గామాతకి కుంకుమార్చన భక్తులచే నిర్వహింపచేసి అనంతరం కుంకుమార్చన చేయడం ద్వారా సిద్ధించే విశేష పుణ్య ఫలం, సమకూరే సౌభాగ్య సంపదల గురించి వివరించారు అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుమంగళిలు ఒకరికోకరు సుమంగళి వాయినం అందించే సుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ఉపాధి కల్పించే భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ తీసుకురావాలి

### ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

యువతకు ఉపాధి కల్పించే భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ తీసుకురావాలని ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం డిమాండ్ చేశారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో అమర వీరుడు భగత్ సింగ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ చౌరస్తా వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి ఏఐఎస్ఎఫ్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ.. భగత్ సింగ్ ఆలోచనలు, త్యాగాలు నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు. సమానత్వం, శోషణ నిర్మూలన, విద్య, ఉద్యోగ హక్కుల కోసం భగత్ సింగ్ పోరాటం నేటికీ ప్రేరణనిస్తోందని, నేటి విద్యార్థి సమస్యలు, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, ఫీజుల పెంపు, కాంట్రాక్టు విధానాలు.. ఇవన్నీ కూడా భగత్ సింగ్ కలలు కన్న సమాజానికి విరుద్ధం అని ఆయన మండిపడ్డారు. విద్య అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులలో పోరాట స్ఫూర్తి పెంపొందించాలని, సమాజంలో సమానత్వం నెలకొల్పడానికి ఐక్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కుషాల్, జిల్లా నాయకులు నవీన్ కృష్ణ, నితిన్, రమేష్, మదు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రంజిత్, ఫిరోజ్ ఆలీ, ఇమ్రాన్ ఆలీ పాల్గొన్నారు.




## బతుకమ్మ ఘాట్ ను పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సద్దుల బతుకమ్మ సందర్బంగా నగరంలో ఉన్న బొడ్డెమ్మ చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ ను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మ పండుగకు విశేష స్థానం ఉందన్నారు. తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి మహిళలు ప్రకృతిని పార్వతి దేవిగా పూజిస్తూ ఆనందోత్సవాల మధ్య ఆఖరి రోజున సద్దుల బతుకమ్మగా నిమజ్జనం చేయడం అనవయితీగా వస్తుందన్నారు. సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఇందూర్ నగరంలో మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే నేపథ్యంలో, ఘాట్ వద్ద పరిశుభ్రత, కాంతివంతమైన విద్యుత్ వెలుగులు, త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బతుకమ్మ నిమజ్జనం సమయంలో చిన్న పిల్లల పట్ల తల్లితండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు. ఈ పండుగను ప్రజలంతా ఆనందంగా, భద్రతగా జరుపుకోవాలని సూచిస్తూ, అవసరమైన అన్ని ఏర్పాట్లను సమయానుకూలంగా పూర్తిచేయాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఈ సుదర్శన్ రెడ్డి, ఏ ఈ ఇనాయత్ అలీ, మున్సిపల్ సిబ్బంది తాజా మాజీ కార్పొరేటర్లు ఇల్లేందుల మమతా, ప్రభాకర్, వెల్డింగ్ నారాయణ, బీజేపీ నాయకులు కల్పే చిరంజీవి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మంచిప్ప 21 ప్యాకేజ్ పనులు పూర్తి చేయాలి

### అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



మంచిప్ప 21 ప్యాకేజ్ పనులు పూర్తి చేసి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని 84 వేల ఎకరాలకు నీళ్ల అందించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. నిజామాబాద్ నగరంలోని ఎన్ కోటగల్లి లో గల ఎన్ఆర్ భవన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వేల్పూర్ భూమయ్య మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2018 సంవత్సరంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం సెగ్మెంట్ కు నీళ్లు ఇచ్చేందుకుగాను మోపాల్ మండలంలోని మంచిప్ప ప్రాజెక్టు నీటిని 2623 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన 21 ప్యాకేజ్ పనులు సకాలంలో పూర్తి కాలేదని, 2022 లో వ్యయం ను రీవైజ్ చేస్తూ 3650 కోట్లు కు పెంచిన ప్రభుత్వం వాటికి నిధులు కేటాయించలేదని, ఈ మొత్తం పనులు పూర్తి కావడానికి మరో 2000 వేల కోట్లు రూపాయలు విడుదల చేయాలని డిమాండు చేశారు. ఈ ప్రాజెక్టు పరిధిలో 6 మండలాలలోని 77 గ్రామాలు, వాటి అనుబంధ తండాలకు 84 వేల ఎకరాలకు నీళ్లందుతాయని. దీనితోపాటు ఈ ప్రాంత చెరువులు, కుంటలు నింపవచ్చునని,ఈ పనులు 50%వరకే పూర్తయినాయిని, మిగతా పనులను టిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేయలేదని అన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన, రైతు రాజ్యం, రైతు నేస్తం అంటూ మాటలు మాట్లాడుతుంది కానీ చేతలలో చూపించడం లేదని, మధ్యలో అర్ధంతరంగా ఆగిపోయిన 21 ప్యాకేజీ పనులకు తగిన నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. వెంటనే 2000 కోట్లు కేటాయించి పనులను పూర్తి చేయాలని అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ 21 ప్యాకేజీ పనులను పూర్తి చేయడానికి గాను ప్రభుత్వం వెంటనే రెండు వేల కోట్ల రూపాయల నిధులు విడుదల చేయాలని, ప్రాజెక్టు ఎత్తు పెంచకుండా ప్రభుత్వం జీవో విడుదల చేసి పనులు ప్రారంభించాలని ఏఐకేఎంఎస్ ప్రభుత్వన్నీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ సమావేశంలో దేశెట్టి సాయరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, గాదేపాక నతన్, సుధాకర్, రాములు, సాయిలు, గంగాధర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సంబంధాలను నిలిపే అరుదైన సంస్కృతి “బతుకమ్మ”

### తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్






బతుకమ్మ కుటుంబ సంబంధాలను చిరకాలం నిలిపే అరుదైన సంస్కృతి అని, అది కేవలం తెలంగాణకే సొంతమని ప్రముఖ కవి, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతి సమావేశం మందిరంలో జరిగిన ప్రసిద్ధ పరిశోధకురాలు, రచయిత్రి, తెలంగాణ ఉద్యమకారిణి డాక్టర్ దేవకీదేవి వెలువరించిన “బతుకమ్మ” కుటుంబ సంబంధ గేయాలు పుస్తకావిష్కరణ సభలో ఆయన మాట్లాడారు. సమాజంలోన అనేక అనుబంధాలు, మనిషి జీవితంలోని అనేక దశల రహస్యాలను బతుకమ్మ పాటలు తెలియజేస్తాయని, ఆ పాటలన్నింటిని ఒక చక్కని విభజనతో బతుకమ్మ పుస్తకం రూపొందించిన డాక్టర్ దేవకి దేవి తెలంగాణ సమాజానికి విలువైన పుస్తకాన్ని అందించారని, ముందు తరాలకు కరదీపికగా ఉపయోగపడుతుందని అభివర్ణించారు. ప్రసిద్ధ సాహిత్య చరిత్ర పరిశోధకుడు డాక్టర్ సంగిశెట్టి శ్రీనివాస్ అధ్యక్షత వహించిన ఈ సభలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ప్రముఖ రచయిత్రి జూపాక సుభద్ర, సీనియర్ జర్నలిస్ట్ పరిశోధకుడు డాక్టర్ ఉదయవర్లు, ప్రముఖ సాహితీవేత్త పైడిమర్రి గిరిజ, డాక్టర్ కాంచనపల్లి, కందుకూరి శ్రీరాములు, సూరారం శంకర్, కల్లెం నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పట్ల ఇంత నిర్లక్ష్యమా?

### ప్రమాదాలకు నెలవుగా రోడ్లు?

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్





భిక్కనూరు మండలంలో గల రామేశ్వర్ పల్లి రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలతో అధ్వానంగా గుంతల మయంగా తయారయింది. దీంతో ద్విచక్ర వాహన దారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అనేకసార్లు అదుపుతప్పి పడిపోవడంతో గాయాలపాలు అవుతున్నారు. అదేవిధంగా తిప్పాపూర్, మోటాట్ పల్లి, ఆరేపల్లి గ్రామాల ప్రజలు బిక్కనూరుకి వెళ్లే ప్రధాన రహదారి కావడంతో,వీరికి ఉన్న సౌకర్యం ఆటోలు, ద్విచక్ర వాహనాలు మాత్రమే, గుంతల మయంగా ఉన్న ఈ రోడ్డు గుండా ఆటోలు వెళ్లలేక, గ్రామంలోని కూడళ్ల మధ్యలో నుండి ఆటోలు వెళ్లడం జరుగుతుంది. దీంతో గ్రామస్తులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా ఉంటుంది. అందులో దసరా పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల ఏ మాత్రం ఏమరపాటుగా నడిపిన అదుపుతప్పి పడిపోవడం ఖాయం. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులను తక్షణమే చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
29-09-2025


## ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ పండుగ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / నందిపేట్



నందిపేట్ మండల కేంద్రంలో ఆదివారం ఆర్యవైశ్య మహిళలు బతుకమ్మ పండుగను బారి ఎత్తున నిర్వహించారు. 9రోజుల పాటు పూజించే బతుకమ్మ పండుగలో భాగంగా 8వ రోజు వెన్నెల ముద్ద బతుకమ్మను పూలతో పేర్చి మహిళలలు అందరూ కలిసి నంది ఆల యంలో ఉయ్యాల పాటలు పాడుతూ పాటలు పాడుతూ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భం గా మహిళలు కోలాటాలు, డీజే పాటలకు అనుగుణంగా నృత్యాలతో చూపరులను ఆకట్టుకుంది.

## ఆందోళన కలిగిస్తున్న మంజీరా వరద



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



మంజీరా నది ఉగ్ర రూపం తో సరిహద్దు గ్రామాల ప్రజలు గజ గజ వణుకుతున్నారు. ఏ సమయాన గ్రామాలలోకి వరద నీరు ముంచుకు వస్తుందోనని మంజీరా ప్రాంతం లోని సాలురా బోధన్ మండలాల ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. నిజాం సాగర్ వరద గేట్లు ఎత్తివేయడంతో వరద ఉధృతి పెరిగింది. మంజీరా నది వరద ఉధృతితో మండలం లోని హంగర్గ గ్రామం లోకి వరద నీరు వచ్చి చేరాయి. మంజీరా సరిహద్దు లోని సాలురా మండలంలోని హున్సా, మందర్నా, ఖాజా పూర్, బోధన్ మండలం లోని ఖండ్ గాం, కొప్పర్గా, బిక్నెల్లి, హంగర్గ గ్రామాల ప్రజలు విల విల లాడు తున్నారు.హంగార్గ గ్రామంలో కి నీరు రావడం తో గ్రామస్తులను రెవెన్యూ అధికారులు ఖాళీ చేయించారు.తాహసీల్దార్ విట్టల్ రెండు ఆర్టిసి బస్సులను ఏర్పాటు చేసి ప్రజలను సురక్షిత ప్రాంతానికి తరలించారు.ఖండ్ గాం వద్ద ఉన్న తెలంగాణ మహారాష్ట్ర లను కలుపుతూ ఉన్న వంతెన పై నుంచి వరద నీరు ఉధృతంగా పారడంతో రాక పోకలు నిలిపి వేశారు.నీటిపారుదల శాఖ డిఈ లోక్య, ఏఈఈ శ్రీనివాస్, సుష్మిత,వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ లు సహాయక చర్యలను పర్యవేక్షించారు.

## జాన్కంపేట్‌లో దుర్గా మాత పల్లకి సేవ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో ప్రతీరోజు ప్రత్యేక అభిషేకాలు,పూజలు ఘనంగా కొనసాగుతున్నాయి ఆదివారం రాత్రి ఉత్సవాల్లో భాగంగా పల్లకీసేవ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేకపూజాలు చేసి పల్లకీలో ఊరేగించారు.ఈ మేరకు నిజామాబాదు కు చెందిన ఇస్కాన్ భక్త బృందం శ్రీరామ, శ్రీ కృష్ణ కీర్తనలు చేస్తూ గ్రామంలో పల్లకి సేవ కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు చిన్నారులను దుర్గామాత అవతారంలో అలంకరించి గ్రామంలో పల్లకి సేవ చేపట్టారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ యువతకు ప్రేరణ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



స్వాతంత్ర్య సమరయోధుడు షీహిద్ భగత్ సింగ్ తన 23 ఏళ్ల వయస్సులోనే గొప్ప లక్ష్యాలను సాధించవచ్చు అనే విశ్వాసాన్ని యువతకు అందించి, యువతకు ప్రేరణగా నిలిచారని తెలంగాణ బలహీనవర్గాల సంక్షేమ సంఘం (టిబిఎస్ఎస్) అధ్యక్షులు, న్యాయ వాది రాజలింగు మోతె తెలిపారు. ఆదివారం భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల మోతె లా ఛాంబర్ లో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో భాగంగా ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం సంఘం అధ్యక్షుడు రాజలింగు మోతె మాట్లాడుతూ, భగత్ సింగ్ త్యాగం, ధైర్యం, దేశభక్తి ప్రతి భారతీయునికి మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. భగత్ సింగ్ లోని అసాధారణ దేశభక్తిని, బ్రిటిష్ వారి దుర్నీతిని ఎదిరించడమే కాకుండా, సమాజంలో ఉన్న అన్యాయాలను సైతం ప్రశ్నించి, న్యాయం కోసం చేసే పోరాటాన్ని,మరణాన్ని సమీపంలో చూసి భయపడకుండా, నవ్వుతూ భయపడకుండా ఉరికంబానికి వెళ్లిన తన నిర్భయతను ప్రతి పౌరుడు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు చాకిటి రమేష్, రావికంటి అభిమన్యు, కలవల సతీష్ కుమార్ లు పాల్గొన్నారు.

## చేపలు పట్టేందుకు వెళ్లి యువకుని మృతి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ వద్ద గల రాళ్ల వాగులో చేపలు పట్టేందుకు వెళ్లి, మంచిర్యాల పట్టణంలోని ఎన్టీఆర్ నగర్ కు చెందిన చింతల రాకేష్ (22) అనే యువకుడు ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందాడు. యువకుడు గల్లంతైన సమాచారం అందిన వెంటనే మంచిర్యాల పట్టణ సీఐ ప్రమోద్ రావు ఫైర్ సిబ్బందితో కలిసి, ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి, యువకుని మృతదేహాన్ని వెలికి తీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## "భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాలు బలపడాలి"

**ఏఐపిఎస్యు జిల్లా కార్యదర్శి బొడ అనిల్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాలు బలపడాలని ఏఐపిఎస్యు జిల్లా కార్యదర్శి బొడ అనిల్ పిలుపునిచ్చారు. అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అమర వీరుడు భగత్ సింగ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ చౌరస్తా వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ భగత్ సింగ్ కలలు కన్న సమాజం అంటే సమానత్వం, న్యాయం, అందరికీ విద్య, ఉద్యోగం, గౌరవం.. కానీ నేటి ప్రభుత్వాలు విద్యను ప్రైవేటీకరించి నిరుద్యోగాన్ని పెంచి, పేద విద్యార్థులను అణగదొక్కే విధానాలు అవలంబిస్తున్నాయన్నారు. విద్యార్థులకు భారం కలిగించే విధంగా జాతులకు రావాల్సిన నిధులు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి ఈ ప్రభుత్వాలు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని దీనితోపాటు టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యానికేకరణం చేసేందుకు చేస్తున్న కుట్ర మానుకోవాలని నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. శాస్త్రీయ విద్యా విధానాన్ని అభివృద్ధి చేసి ఉపాధినిచ్చే చదువులను అందించాలని అన్నారు విద్యా, వైద్యం ఉచితంగా అందనంతవరకు దేశం మరింత దారిద్రంలోకి పోతుందని అన్నారు భగత్ సింగ్ కోరుకున్న కుల మత రహిత సమాజాన్ని స్థాపించడానికి యువకులు భగత్ సింగ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఈ ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న ప్రజా విద్యా వ్యతిరేక విధానాలపై తిరుగుబాటు చేసి సంపూర్ణ స్వాతంత్రానికి ఆర్థిక, సామాజిక ఉపాధి విద్య ఫలాలు అందరికీ సమానంగా అందే విధంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్ సింగ్ ఠాగూర్, నాయకులు యశ్వంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## తిర్మన్ పల్లి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తా

**రేణుక మాత ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి కృషి**

**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / ఇందల్వాయి



తిర్మన్ పల్లి గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి అన్నారు. ఆదివారం తిర్మన్ పల్లి గ్రామంలోని రేణుక మాత ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.., ఎన్నికల సమయంలో అండగా నిలిచిన తిర్మన్ పల్లి గ్రామానికి అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. బీసీలకు 42% రిజర్వేషన్లను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, అయితే బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు కుట్రపూరితంగా అడ్డంకులు సృష్టిస్తున్నాయని విమర్శించారు. జీవో విడుదలైన వెంటనే కొందరు కోర్టుల్లో కేసులు వేసినా, బీసీ రిజర్వేషన్ల హామీని తప్పకుండా అమలు చేస్తాం అని భూపతి రెడ్డి స్పష్టం చేశారు. అలాగే బీసీ సమాజానికి గౌరవం కల్పించేందుకు మహేష్ కుమార్ గౌడ్‌ను టిపిసిసి అధ్యక్షుడిగా నియమించిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని 15 బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా లేవని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, ఆలయ పునర్నిర్మాణానికి నా వంతు సహకారం అందిస్తానని భూపతి రెడ్డి హామీ ఇచ్చారు. తరువాత గౌడ సంఘ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి ముదిరాజ్, మాజీ ఎంపిటిసి చింతల కిషన్, నల్లవెల్లి సహకార సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్ రెడ్డి సంతోష్ రెడ్డి, కిసాన్ ఖేత్ అధ్యక్షుడు ఎల్ఐసి గంగాధర్, గౌడ సంఘం అధ్యక్షుడు రాజా నర్సాగౌడ్, శ్రీనివాస్ గౌడ్, జంగిలి లక్ష్మి, బోక్క గంగాధర్, గోపు గోపాల్, సాదు రవి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గౌడ కుల సంఘ సభ్యులు, గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## "చోరీ కేసును ఐదు రోజుల్లోనే చేదించిన పోలీసులు"

**వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ నగరంలోని 5వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బ్రాహ్మణ కాలనీలో జరిగిన భారీ చోరీ కేసును నిజామాబాద్ పోలీసులు కేవలం ఐదు రోజుల్లోనే చేదించారని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడించారు. పక్కా ప్రణాళికతో ఒక కాలనీ వాసు నివాసముండే పాత నేరస్తులే చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు పాత నేరస్తులను అరెస్టు చేయగా సూత్రధారితో పాటు మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. జల్సాల కోసం అలవాటు పడి పాత నేరస్తులు చోరీ చేశారని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బ్రాహ్మణ కాలనీ కి చెందిన పురహితుడు వేలేటి పవన్ శర్మ ఈనెల 23న కుటుంబ సమేతంగా దుర్గా పూజ కోసం ఇంటికి తాళం వేసి వెళ్ళాడు. గంటల వ్యవధిలో పూజ ముగించుకొని ఇంటికి వచ్చిన పవన్ శర్మ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి తన ఇంటి తాళాలు పగలగొట్టి పడకగదిలో ఉన్న బీరువా లాకర్ బద్దలు కొట్టి దాదాపు 33 తులాల బంగారం, 25 తులాల వెండి, రూ.30 వేల నగదును దొంగిలించారని ఆయన ఐదవ డాన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ నార్త్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై గంగాధర్ తో కలిసి కేసును నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నాగారం దొడ్డి కొమరయ్య కాలనీకి చెందిన షేక్ సల్మాన్ అలియాస్ సోను, మరాఠీ ప్రకాష్ ను ఆదివారం ఉదయం డబుల్ బెడ్ రూమ్ ప్రాంతంలో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ వివరించారు. వారిద్దరూ వచ్చిన సమాచారం మేరకు నాగారం దొడ్డి కొమరయ్య కాలనీ కి చెందిన పాత నేరస్తుడు ఏ -1 షేక్ సాధక్, ఎ-2 వినోద్ చౌహన్, ఏ -3 ముక్తే సాయినాథ్, ఏ - 4 షేక్ సల్మాన్ సోను, ఏ -5 ఆకాష్ వీరు ఐదుగురు ఒక ముఠాగా ఏర్పడి వారి జల్సా లకు డబ్బులు సరిపోక దొంగతనాలు చేయడమే వృత్తిగా చేసుకున్నారు. ఇందులో ఏ -1 షేక్ సాదక్ ముఠాకు లీడర్గా ఉంటూ ముఠాని నడిపిస్తున్నారు. ఏ - 1 షేక్ సాధక్ మీద గతంలో దొంగతనం, గంజాయి కేసు ఉన్నాయి. ఏ - 2 వినోద్ చౌహన్, ఏ - 3 సాయినాథ్ ఇంతకుముందు సైతం వివిధ దొంగతనాల కేసులో ఉన్నారు. ఈనెల 23న ఐదుగురు కలిసి ఆటోలో బ్రాహ్మణ కాలనీ లో తాళం వేసిన ఇళ్లను రెక్కీ చేసి దొంగతనం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అదే క్రమంలో పవన్ శర్మ తన ఇంటికి తాళం వేసి దుర్గామాత పూజకు వెళ్లారు. దీంతో నిందితులు ఎనిమిది గంటలకు ఇంటి తాళం పగలగొట్టి లోనికి వెళ్లి లాకర్లో ఉన్న 33 తులాల బంగారు ఆభరణాలు, 25 తులాల వెండి వస్తువులు, 30 వేల రూపాయలు నగదు చోరీ చేశారు. ఆదివారం ఉదయం నమ్మదగిన సమాచారం మేరకు డబుల్ బెడ్ రూమ్ చౌరస్తా వద్ద నిందితుడు మరాఠీ ఆకాష్ లను పట్టుకున్నారు. నిందితులను పట్టుకున్న పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అభినందించారు.

## ఎడపల్లి ఎంఈఓ కార్యాలయంలో బోర్ మోటార్ చోరీ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం నుండి సబ్‌మెర్సిబుల్ బోర్ మోటార్ చోరీకి గురైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గుర్తుతెలియని వ్యక్తులు కార్యాలయంలోని మోటార్‌ను దొంగిలించారని ఎంఈఓ శివలింగ్ గాలప్ప ఎడపల్లి పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఎంఈఓ శివలింగ్ గాలప్ప తెలిపిన వివరాల ప్రకారంసెప్టెంబర్ 3న సాయంత్రం 1.5 హెచ్పి గల సబ్‌మెర్సిబుల్ బోర్ మోటార్ మంచి స్థితిలోనే ఉన్నట్లు ఆయన గుర్తించారు.అయితే, సెప్టెంబర్ 4న ఉదయం తిరిగి కార్యాలయానికి వచ్చేసరికి ఆ మోటార్ కనిపించకుండా పోయింది.దీంతో,కొందరు వ్యక్తులు కార్యాలయంలోకి చొరబడి బోర్ మోటార్‌ను దొంగిలించారని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. చోరీకి గురైన మోటార్ విలువ సుమారు రూ.3,000 ఉంటుందని ఎంఈఓ గాలప్ప తన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ చోరీ ఘటనపై పోలీసులు తగిన చర్యలు తీసుకొని, దొంగలను గుర్తించాలని ఆయన కోరారు. ఎంఈఓ శివలింగ్ గాలప్ప ఫిర్యాదు మేరకు ఎడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో దేశాభివృద్ధికి పాటుపడాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



నేటి యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని, అవినీతి రహిత సమాజం కోసం, దేశాభివృద్ధి కోసం పాటుపడాలని తెలంగాణ విద్యవంతల వేదిక రాష్ట్ర నాయకులు, సీనియర్ పాత్రికేయుడు హెచ్ రవీందర్, మాజీ ఆర్మీ జవాన్, ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్వాల్ లు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుడు షీహిద్ భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని పురస్కరించుకొని మాజీ ఆర్మీ జవాన్, సింగరేణి ఎస్ అండ్ పీసీ ఏరియా ఉద్యోగి రాజేష్ పివ్వాల్, ఆయన సతీమణి రాణి పివ్వాల్ దంపతుల ఆధ్వర్యంలో పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలోని నవదుర్గా మాత ఆలయం ఆవరణలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం హెచ్ రవీందర్, రాజేష్ పివ్వాల్ లు మాట్లాడుతూ, ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో బ్రిటిష్ సైన్యంతో పోరాడి, వారిని గడగడలాడించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో కీలక పాత్ర పోషించిన భగత్ సింగ్ ప్రతి భారతీయుడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని తెలిపారు. 23 ఏళ్ల పిన్న వయస్సులోనే దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన ఆయన త్యాగం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, రచయిత సుందిల్ల రాజయ్య, ప్రముఖ వ్యాపారి, పద్మశాలి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి దావనపల్లి తిరుపతి, రాంరెడ్డి, లక్ష్మీదేవి, నక్క వెంకటస్వామి, కుమారస్వామి, కొమ్ములు లు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
29-09-2025


# మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి

- సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి
- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి, శ్రామిక మహిళా రాష్ట్ర నాయకురాలు పద్మశ్రీ
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్ బాబు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పని ప్రదేశాలలో మహిళా కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని శ్రామిక మహిళ రాష్ట్ర నాయకులు పద్మ శ్రీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యాలయంలో శ్రామిక మహిళ జిల్లా సదస్సులో సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిదిగా హాజరైన పద్మశ్రీ మాట్లాడుతూ శ్రామిక మహిళలు పనిచేస్తున్న చాలా రంగాలలో పని ప్రాంతాలలో ప్రదేశాలలో కనీసం బాత్ రూమ్ ల సౌకర్యం కూడా ప్రభుత్వం యాజమాన్యాలు కల్పించడం లేదని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళలపై అత్యాచారాలు రోజు రోజుకు పెరుగుతున్నాయని, 2024 సంవత్సరంలో 31 వేల అత్యాచారాల కేసులు దేశంలో నమోదయ్యాయని, ప్రతి 17 నిమిషాలకు ఒక అత్యాచారం జరుగుతున్నదని అవేదన వ్యక్తం చేశారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయని వీటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. ప్రతి పని ప్రదేశంలో కంప్లైంట్ బాక్స్ లు ఏర్పాటు చేయాలని ఉన్న అది అమలుకావడం లేదని విమర్శించారు. మహిళలను ఐక్యం చేసి వారిని హక్కుల కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

### కార్పొరేట్-మతోన్మాదుల ప్రయోజనాల కోసమే దోహదపడుతున్నాయి... రమేష్ బాబు

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న నయా ఉదారవాద విధానాలు కార్పొరేట్-మతోన్మాదుల ప్రయోజనాల కోసమే దోహదపడుతున్నాయి. మొత్తం కార్మిక వ్యతిరేక విధానాలతో పాటు మహిళలు మరింత హీన స్థితికి దిగజారే విధానాలను తీసుకొస్తున్నారు. శ్రమను గౌరవించక పోవడం, గౌరవప్రదమైన వేతనాలు నిర్ణయించకపోవడం వారి విధానంగా మారిందన్నారు. దీంతో పాటు శ్రమ చేసే శ్రామిక మహిళలను గౌరవించడం లేదని, పోరాడి సాధించుకున్న శ్రామిక మహిళల హక్కులను హరిస్తున్నారన్నారు. వారికున్న కొద్దిపాటి చట్టాలను రద్దు చేస్తున్నారని, ఇప్పటికే పారిశ్రామికవేత్తల లాభాల కోసం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను తెచ్చారని, ఈ నాలుగు లేబర్ కోడ్ల వల్ల ఇప్పటికే ఉన్న మెటర్నిటీ బెనిఫిట్స్, క్రెచ్ల ఏర్పాటుకి ప్రమాదం ఏర్పడిందని, రాత్రి షిఫ్టులో మహిళల చేత రాత్రి 9 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు పని చేయాలని షరతులు పెట్టారన్నారు. భూగర్భ గనుల్లో సైతం పనులు పురమాయించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ అత్యధికులు మహిళలు పనిచేసే బీడీ, భవన నిర్మాణం రంగాలకున్న సెస్ యాక్ట్ ను రద్దు చేశారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం పథకం, ఆర్పి, ఐకెపి విఓఏ, ఫీల్డ్ అసిస్టెంట్, మెడికల్ హెల్త్ 2వ ఏఎన్ఎం, యూరోపియన్ ఏఎన్ఎం లాంటి స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించ నిరాకరించారన్నారు. వీరికి కనీసం వేతనం, పని గంటలు, ఉద్యోగ భద్రత, పెన్షన్, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఈఎస్ఐ, పిఎఫ్ లాంటి సౌకర్యాలన్నింటినీ నిరాకరించే విధంగా లేబర్ కోడ్లలో పొందుపర్చారుని ఆమె అన్నారు. అనంతరం బతుకమ్మ ఆటలు ఆడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాటలు పాడుతూ ఆట పాటలతో అలరించాయి. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నూర్జహాన్, శంకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు, సిఐటియు జిల్లా కోశాధికారి స్వర్ణ, జిల్లా నాయకులు రేణుక, సుకన్య, భారతి, హర్ష, నాగం, శాలిని, జరీనా, తనుజ, బాలామణి సుమలత, లలిత, సరిత, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మోహన్, జంగం గంగాధర్, కటారి రాములు, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి సిర్ప లింగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్‌కు ఘన నివాళులు



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

స్వాతంత్ర్య సమరయోధుడు షహీద్ భగత్ సింగ్ జయంతిని పురస్కరించుకొని శనివారం పట్టణంలో మార్కెట్ ప్రాంతంలో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్ మాట్లాడుతూ, ప్రతి ఇంట్లో భగత్ సింగ్ లాంటి దేశ భక్తులు పుట్టాలని ఆకాంక్షించారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదంతో శత్రువులను సైతం వణికించి, దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన భగత్ సింగ్, ప్రతి భారతీయుడి గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని తెలిపారు. దేశం కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన ఆయన నేటి యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా అధ్యక్షుడు నదిపాట రాజ్ కుమార్, సభ్యులు ఎండి జావిద్ పాషా, నాగరాజు, గణేష్, శివ లు పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతర పోరాటం



### టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు, టీజీఈజేఏసి రాష్ట్ర కన్వీనర్ మారం జగదీశ్వర్

### టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ కార్యాలయ భవనం ప్రారంభం

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

టీఎన్జీవో, టీజీఈజేఏసీ ల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు, టీజిఈజేఏసి రాష్ట్ర కన్వీనర్ మారం జగదీశ్వర్ తెలిపారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ గల టీఎన్జీవో కాలనీలో నూతనంగా నిర్మించిన తెలంగాణ నాన్ గెజిట్స్ ఆఫీసర్స్ యూనియన్(టిఎన్జీవో)మంచిర్యాల యూనిట్ కార్యాలయ భవన ప్రారంభోత్సవానికి ఆయన సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ సంద అశోక్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మారం జగదీశ్వర్, సంద అశోక్ లతో పాటు విశిష్ట అతిథులుగా సంఘం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, జిల్లా మాజీ అధ్యక్షుడు కందుకూరి సురేష్ బాబు లు హాజరు కాగా, ప్రత్యేక ఆహ్వానితులుగా టిఎన్జీవో జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, మంచిర్యాల యూనిట్ మాజీ అధ్యక్షుడు పుప్పాల హనుమంతరావు, కరీంనగర్ జిల్లా కార్యదర్శి సందీప్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం కేంద్ర కార్యదర్శి మారం జగదీశ్వర్ మంచిర్యాల టిఎన్జీవో భవనాన్ని ప్రారంభించి, అనంతరం కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా నిర్వాహకులు మారం జగదీశ్వర్, సంద అశోక్ లను శాలవాతో ఘనంగా సన్మానించారు. అనంతరం జగదీశ్వర్ మాట్లాడుతూ, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలపై నిత్యం ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ, సమస్యల సాధనకై పోరాడుతున్నామని తెలిపారు. ఇప్పటివరకు జివో నెంబర్ 317 బాధితులకు ఉపయోగపడే విధంగా జివో 190 సాధించిన ఘనత టిజిఈజేఏసీ దని తెలిపారు. ఇంకా కొన్ని సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, నెరవేర్చిందని, ఇంకా చాలా సమస్యలు ఉన్నాయని, వాటిని సైతం త్వరలోనే ప్రభుత్వ ఏర్పాటు చేసిన సబ్ కమిటీతో చర్చలు జరిపి, సాధించుకుంటామన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, టిఎన్జీవో, టీజీఈజెఏసి కేంద్ర, రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు నిర్వహించే కార్యక్రమాలలో జిల్లాలోని ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లాలో మంచిర్యాల నూతన కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఉద్యోగులకు హెచ్ఆర్ఏ పెంచవలసి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, హెచ్ఆర్ఏ పెంచాల్సిందిగా కేంద్ర నాయకత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా కోశాధికారి సతీష్ కుమార్, ఉపాధ్యక్షులు కేజియా రాణి, శ్రీనివాస్, రామ్ కుమార్, తిరుపతి, సంయుక్త కార్యదర్శి సునీత, రవికిరణ్, ప్రభు, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రావణ్, మంచిర్యాల యూనిట్ కార్యదర్శి అజయ్, మందమర్రి యూనిట్ అధ్యక్షుడు సుమన్, బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షుడు వెంకటేష్, లక్షెట్టిపేట్ యూనిట్ అధ్యక్షుడు జి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్, కుమార్, రోశయ్య, విజయ ప్రణవనంద లు పాల్గొన్నారు.

## బతుకమ్మ నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మలను నిమజ్జనం చేసే ప్రదేశాలను ఆదివారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్టణ మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, కాంగ్రెస్ నేత బండి సదానందం యాదవ్ లు మాట్లాడుతూ, ముందుగా మహిళలందరికీ సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ నిమజ్జనంలో మహిళలకు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా తగిన ఏర్పాట్లు, వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. పట్టణంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా బతుకమ్మ పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి రాంరెడ్డి, నాగుల దశరథం, నాగుల దుర్గన్న, సత్తన్న, కత్తి రమేష్ లు పాల్గొన్నారు.



## దుర్గామాతను దర్శించుకున్న బిజెపి నేతలు

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.**

పట్టణంలో బిజెపి నాయకుడు ధార రవి సాగర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని ఆదివారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్, జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, దార రవిసాగర్ పట్టణంలో దుర్గాదేవి నవరాత్రులు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని, అమ్మవారి ఆశీస్సులు పట్టణ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు అందుగుల శ్రీనివాస్, అక్కల రమేష్, సప్పిడి నరేష్ లతో కలిసి స్వయంగా బోనాలు ఎత్తి, అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారిని ధారా రవి సాగర్ శాలవాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అక్కల రమేష్, పట్టి వెంకటకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్రావు, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, మండల అధ్యక్షుడు జనార్దన్, జిల్లా కార్యదర్శి పోతునూరి రాజేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కర్రావుల వినయ్, నాయకులు శనిగారపు శ్రీనివాస్, దుర్గం సత్యంబాబు, ప్రియాంక, మంగ శ్రీ, లలిత, రజిత, సంధ్య, ప్రవీణ్, మల్లేష్ లు పాల్గొన్నారు.

## అక్టోబర్ 3 కు దసరా సెలవు మార్చాలి

### బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**



దసరా పండుగ, గాంధీ జయంతి వేడుకలు ఒకేరోజు నిర్వహించుకోలేమని, రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం అక్టోబర్ 3 కు దసరా సెలవు మార్చాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఆదివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణలో అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే దసరా పండుగ, అదేవిధంగా గాంధీ జయంతి వేడుకలు కార్మికులు ప్రజలు గొప్పగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని, రెండు ఒకేరోజు జరుపుకోవడం అసాధ్యమైనదని తెలిపారు. సమైక్యత, సమగ్రత కోసం దసరా పండుగ సెలవు దినాన్ని మార్చాలని డిమాండ్ చేశారు. దేశ స్వాతంత్ర్య పోరాటం నడిపిన మహాత్ముడి జయంతి రోజున జీవహింసకు పాల్పడడం చట్ట రీత్యా నేరమని గుర్తు చేశారు. దసరా పండుగ నాడు కార్మికులు, వారి కుటుంబాలు సంతోషంగా జరుపుకుంటూ మద్యం, మాంసం సేవిస్తారని ఇది ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. సింగరేణి కార్మికులకు అక్టోబర్ 2న సెలవు ఇవ్వడం వల్ల కార్మికులు గనులపై, కార్మిక కాలనీలలో మైసమ్మ తల్లికి మేకులు, గొర్రెలు, కోళ్ల ను అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పించి, మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని వివరించారు. దసరా సెలవు దినాన్ని అక్టోబర్ 2 నుండి అక్టోబర్ 3 కు లేదా అక్టోబర్ 1కి మార్చాలని డిమాండ్ చేశారు. కోల్ ఇండియాలోని పలు బొగ్గు కంపెనీలు సైతం దసరా సెలవు తేదీని మార్చాయని సూచించారు. సింగరేణి కార్మికులు ఒకేరోజు రెండు పేయిడ్ హాలిడే ఉండటం వలన ఆర్థికంగా సైతం కార్మికులకు సెలవు వేతనంలో నష్టపోతున్నారన్నారు. దసరా, గాంధీ జయంతి పనులు వేరుగా ప్రకటించాలని సింగరేణి సిఎండి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు డొనికెల రమేష్, ఏరియా కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్ లు పాల్గొన్నారు.

## నిద్రిస్తున్న వృద్ధురాలి మెడలో నుంచి బంగారం చోరీ

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి రూరల్:-**



నిద్రిస్తున్న వృద్ధురాలి మెడలో నుండి బంగారం దొంగలించిన సంఘటన ఆదివారం మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని పొన్నారం గ్రామానికి చెందిన తోట మల్లమ్మ శనివారం తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి ఆమె మెడలో ఉన్న రెండు తులాల బంగారు ఆభరణాన్ని దొంగిలించి, పరారు కాగా, మెలకువ వచ్చిన వృద్ధురాలు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు లేచి, వచ్చి, ఆరా తీయగా, అప్పటికే దొంగ పారిపోయాడు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ లు సంఘటన స్థలాన్ని పరిశీలించి, వివరాలు సేకరించి, దర్యాప్తు ప్రారంభించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం

### బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి

**టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు ఖాయం అని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ధీమా వ్యక్తం చేశారు. జిల్లాలోని హాజీపూర్ మండలం దొనబండ గ్రామం శ్రీ సాయి గార్డెన్ లో ఆదివారం హాజీపూర్ మాజీ వైస్ ఎంపీపీ బేతు రమాదేవి, రవి ల ఆధ్వర్యంలో పెద్దంపేట మాజీ సర్పంచ్ పెంద్రం ప్రేమ్ సాగర్, దొనబండ మాజీ ఉపసర్పంచ్, బిఆర్ఎస్ పార్టీ పోలాస నేహాన్య, పెద్దంపేట బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పొట్టల శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు మోతే బాగ్య శాంతయ్య, నాగవెల్లి శ్రావణ్ కుమార్, దొనబండ, పెద్దంపేట, బుద్ధిపల్లి గ్రామాల నుండి యువకులు, మహిళలలు పెద్ద ఎత్తున బిజెపి పార్టీ లో చేరగా, ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, బిజెపి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లు హాజరై, వారికి పార్టీ కండువా కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ముందుగా బిజెపి నాయకులు, కార్యకర్తలు దొనబండ గ్రామ స్టేజి వద్ద రఘునాథ్ కు ఘన స్వాగతం పలికి, అక్కడి నుండి గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, దేశ ప్రధాని నరేంద్ర మోదీ చేపడుతున్న అభివృద్ధి, కార్యక్రమాలు చూసి ప్రజలు బిజెపి పార్టీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ఎన్నికల నిర్వహణ అడ్డుకొనేందుకు వారి దగ్గరి వ్యక్తులతో కోర్టులో కేసులు వేయిస్తున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ లను బీజేపీ పార్టీ స్వాగతిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ లు తప్పకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గడ్డం స్వామి రెడ్డి, బేతు రవి, రమ దేవి, గాజుల ముఖేష్ గౌడ్, ఎనగందుల కృష్ణ మూర్తి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, బియ్యాల సతీష్ రావు, మాధవరపు వెంకట రమణ రావు, బొలిశెట్టి అశ్విన్, పట్టి వెంకట కృష్ణ, కమలాకర్ రావు, మడిపల్లి సత్యం, కొట్టి ప్రశాంత, హనుమాండ్ల శ్రీనివాస్, ఐలవేణి సతీష్, బొడ్డు తిరుపతి లు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
29-09-2025


# భువనగిరి ఎంపీ చామలకు అమెరికాలో ఘనసన్మానం

- యుఎన్‌జీఏ 2050 (80)లో సత్తా చాటిన భారత బెస్ట్ పార్లమెంటేరియన్ చామల కిరణ్ కుమార్ రెడ్డి
- చామలను ఘనంగా సన్మానించిన హార్రీస్బర్గ్ తెలుగు అసోసియేషన్ (హెచ్‌టిఏ : యుఎస్ఏ)
- యుఎన్‌లో పీస్ కీపింగ్, గ్లోబల్ లీడర్ షిప్ ఇమేజ్ తదితర అంశాలలో సత్తా చాటిన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి







టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజా భాయి

18వ భారత లోకసభకు భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా భారీ మెజార్టీ తో విజయం సాధించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి, లోకసభలో 100% హాజరు సృష్టించి బెస్ట్ పార్లమెంటేరియన్ అవార్డు సాధించిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని అమెరికాలోని హార్రీస్బర్గ్ తెలుగు అసోసియేషన్ (హెచ్ టిఏ: యుఎస్ఏ ఇండియా) నాయకులు ఆయన్ను ఘనంగా సన్మానించింది. ఈహెచ్‌టిఏ (యు ఎస్ ఏ) పెన్సిల్వేనియా లోని హరిస్బర్గ్ ప్రాంతంలో అమెరికాలో నివసిస్తున్న తెలుగు మాట్లాడే కమ్యూనిటీ రెండు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసింది. తెలుగు మాట్లాడే కబిరెడ్డికి సాంస్కృతిక, సామాజిక మద్దతును అమెరికాలో అందించడానికి స్థాపించబడింది. ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ నుంచి అమెరికాకు వెళ్లిన తెలుగు వారిని ఏకం చేయడమే గాక వారికి భాషా సంరక్షణ తదితర పాఠశాలపై ఏకి కురసం చేస్తూ సంఘాన్ని నిర్ణయిస్తుంది ప్రస్తుతం ఈ సంఘంలో 1000 కుటుంబాలకు చెందిన వారున్నారు. అమెరికాలోని న్యూయార్క్ లో నిర్వహించబడుతున్న యు ఎన్ జి ఏ 2025 80 ప్రపంచ దేశాల సభ్యులతో నిర్వహించబడుతున్న పిస్తృతస్థాయి సమావేశాలలో పాల్గొనేందుకు భారత విదేశాంగ వ్యవహారాల మంత్రి 12 మంది సీనియర్ భారత్ పార్ల మెటీరియల్ లో ఐక్యరాజ్యసమితిలో వందలాది దేశాల ప్రతినిధులు, ప్రొఫెసర్లు, నిపుణులతో నిర్వహించిన క్లైమేట్ ఆక్టివ్ డైలాగ్ లో పాల్గొన్నారు.మిథున్ రీడక్షన్, ప్రపంచంలోని వివిధ దేశాల్లో వేగంగా మారుతున్న హిట్ వార్నింగ్, సిస్టంలో ఫ్రీ ఫోకస్, దేశాల ఫైనాన్స్ ఇన్స్టిట్యూషన్ లను బలోపేతం చేయదానికి ప్రపంచ వ్యాప్తంగా యు.ఎన్.ఓ సమ్మెట్ పాల్గొనేందుకు వచ్చిన వారితో కలిసి ఎస్‌డిసి 80 సమ్మెట్‌లో ఆయన పాల్గొని తన వాగ్దాటితో సుధీర్ గా అంశాల వారీగా ప్రసంగిస్తూ వివిధ దేశాల హెడ్ ఆఫ్ ద స్టేట్స్ లను మెప్పించి ప్రశంసలు పొందారు. తన యు ఏన్ వివిధ దేశాలకు చెందిన హెడ్ ఆఫీస్ లతో యు.ఎస్ సైడ్ లైన్స్, గ్లోబల్ సేవ్ మీటింగ్స్, జి 24 మీటింగ్, బ్రిక్స్ ఎఫ్ఎం మీటింగ్, ఈ యు ఇన్ ఫార్మల్ మీటింగ్లలో యాక్టివ్ గా పాల్గొని భారత దేశ కీర్తి ప్రతిష్టలను యునైటెడ్ నేషన్ లో చాటారు.

# జీతాలు చెల్లించని కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

## శానిటేషన్ కాంట్రాక్ట్ రద్దు చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.

పట్టణ మున్సిపాలిటీలో ఇదివరకు మున్సిపల్ నర్సరీ కాంట్రాక్ట్ నిర్వహించిన శ్రీ సాయిరాం కన్స్ట్రక్షన్ గత నాలుగు నెలల నుండి కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని ,వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు వారికీ ఇటీవల మంజూరైన శానిటేషన్ కార్మికుల కాంట్రాక్ట్ ను రద్దు చేయాలని పట్టణ కాంట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పట్టణ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, శ్రీ సాయిరాం కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ నర్సరీ కార్మికులకు గత 4 నెలల జీతాలు చెల్లించకుండా, బిల్లులు వచ్చిన సైతం బిల్లు రాలేదని చెప్పి, కార్మికులను మోసం చేస్తున్నాడని ఆరోపించారు. ప్రస్తుత అతనికి శానిటేషన్ కార్మికులకు సంబంధించిన కాంట్రాక్ట్ వచ్చిందని, కార్మికులు జీతాలు ఇవ్వకుండా మోసం చేస్తున్న సాయిరాం కన్స్ట్రక్షన్ కు ఇచ్చిన శానిటేషన్ కాంట్రాక్ట్ ను రద్దుచేసి ,మరలా టెండర్ లు పిలవాలని కోరారు. అదే విధంగా దసరా పండుగను దృష్టిలో పెట్టుకొని, నర్సరీ కార్మికులు జీతాలు ఇప్పించాలన్నారు. సాయిరాం కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ పై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అసోసియేషన్ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, బోరిగం వెంకటేష్, దుర్గం ప్రభాకర్, రాకం సంతోష్, బట్టు రాజుకుమార్, ఆవునురి పోశం లు పాల్గొన్నారు.

# అభయ కనకదుర్గ మండపంలో అన్నప్రసాద వితరణ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని రెండో వార్డ్ తిలక్ నగర్ లో గల అభయ కనకదుర్గ అమ్మవారి మండపంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని శనివారం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పట్టణ మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు లు దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అభయ కనకదుర్గ మండలి కమిటీ సభ్యులు మారపల్లి రాజయ్య, రేణిగుంట్ల పోచయ్య, మాణిక్యాల మల్లేష్, తుంగ వెంకటేష్, రేణిగుంట కొమురయ్య, రేణిగుంట్ల చంద్రయ్య, కన్నూరి బానేష్, ఆరెంధ సతీష్, యూత్ సభ్యులు మారపల్లి సాయికుమార్, రేణిగుంట్ల అఖిల్, తేజ, సుప్రీం, ఆరేంద శేషు, కవ్వంపల్లి ప్రవీణ్ లు పాల్గొన్నారు.

# దసరా సెలవు మార్చాలి

## జూనియర్ అసిస్టెంట్ పరీక్షపై యాజమాన్యం స్పందించాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-.



సింగరేణిలో కార్మికులు, ప్రజలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే దసరా పండుగ, గాంధీ జయంతి అక్టోబర్ 2న ఒకేరోజు రావడంతో కార్మిక వర్గం నిరుత్సాహంలో ఉన్నారని, కార్మికులు పండుగను ఆనందోత్సవాలతో జరుపుకునేందుకు వీలుగా యాజమా న్యం దసరా పండుగ సెలవును మార్చాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో త్వరలో జరగనున్న ఏరియా మహాసభల నేపథ్యంలో ఏరియాలోని కాసీపేట 2 గని ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి, అల్లి రాజేందర్ లు మాట్లాడుతూ, దసరా పండుగ సెలవు మార్చాలని సిఐటియు గా గత 15 రోజుల ముందుగానే యాజమాన్యానికి విజ్ఞప్తి చేశామని, గుర్తింపు ప్రాతమిద్య సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్టియుసి లు సైతం దసరా సెలవు మార్పుపై యాజమాన్యానికి వినతి పత్రాలు ఇచ్చిన, ఇప్పటివరకు యాజమాన్యం స్పందించకపోవడం సరైన విధానం కాదన్నారు. సింగరేణి యాజమాన్యం చెల్లింపు తేదీని తెలపకుండానే లాభాల వాట ఉత్తర్వులు ఇవ్వడం సరైనది కాదని, దీనిని ఆసరా చేసుకుని గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు శనివారం రోజు చెల్లింపులు చేస్తున్న ప్రకటన చేసుకొని, కార్మికులు ఖాతాలో డబ్బులు పడకపోవటంతో, ఇప్పుడు కార్మికులకు వారు ఏమి సమాధానం చెబుతారని ఎద్దేవా చేశారు. లాభాలు ఎక్కువ వచ్చిన కార్మికులు లాభాలు తక్కువగానే పంచిస్తున్న సంఘాలు, గుర్తింపు సంఘం నిరసన తెలుపుతున్నమనడం, ప్రాతినిధ్య సంఘం మా గొప్ప అని చెప్పుకోవడం సరైనది కాదని సూచించారు. ఇప్పటివరకు అన్ని కార్మిక సంఘాలు జూనియర్ అసిస్టెంట్ పరీక్ష తేదీ పై యాజమాన్యం స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్న, కార్మిక సంఘాల విజ్ఞప్తులు పట్టించుకోకుండా యాజమాన్యం మొండికి పోవడం ఎంతవరకు సరైనదని ప్రశ్నించారు. దసరా సెలవు మార్పు, జూనియర్ అసిస్టెంట్ పరీక్ష తేదీ, మెడికల్ బోర్డు నిర్వహణపై గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు స్పందించి, యాజమాన్యం దృష్టికి మరొకసారి తీసుకువెళ్లాలని, అదేవిధంగా కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు సైతం స్పందించి, కోల్ బెల్ట్ ఏరియాలో కార్మికుల వారి కుటుంబాలతో దసరా పండుగను ఆనందంగా జరుపుకునేలా చూడాలన్నారు. ఇతర సమస్యల పరిష్కారం కొరకు సైతం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాసీపేట 2 గని యూనియన్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయ దుర్గ మండపంలో అన్నదానం

## అమ్మవారికి ప్రత్యేక పూజలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలో భాగంగా 13వ వార్డు రామాలయం జై విజయ దుర్గ భవాని మండపంలో ఆదివారం మహా చండి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు చక్రవర్తి మంత్ర ఉచ్చరణతో మండపంలో మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో చేశారు.అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లేళ్ల అశోక్, దొంతమల్ల రమేష్, శ్యామ్ కుమార్,వనపర్తి ప్రవీణ్, పొన్న సాయికుమార్, కోలా లక్ష్మి, వేల్పుల పోచమ్మ, దొంతమల్ల ఉషారాణి, వనపర్తి ప్రశాంతి,పిల్లి లావణ్య లు పాల్గొన్నారు.

# దేవీ నవరాత్రుల ఉత్సవాలలో ప్రత్యేక పూజలు

## చేసిన జనసేన నాయకులు ప్రేమ్ కుమార్...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా జరిగిన ప్రత్యేక పూజలకు మూసాపేట్ డివిజన్ ప్రగతి నగర్ వెల్ఫేర్ కోడిచెర్ల వినోద్ కుమార్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్ , పండుగ సూర్య , పోలెబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, గోపి, కమిటీ సభ్యులు సంజయ్ కుమార్ , శ్రీనివాస్ చారి ,రాజేందర్, మహేందర్ , శివ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

# అమ్మ వారిని గాజులతో అలంకారణ

## సుహాసీనులకు ముత్తైదువులకు కుంకుమ గాజులు ప్రధానం

## అమ్మవారి సంన్నిధానం నుండి బతుకమ్మ సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





మాక్లూర్ కేంద్రంలో దసరా నవరాత్రులను పురస్కరించికొని నెలకొపిల్పిన నవదుర్గామాతను కమిటి సభ్యులు గాజులతో అలంకరించారు.అమ్మవారి సన్నిధిలో ప్రతిరోజూ ప్రత్యేక కార్యాక్రమాలు నిర్వహిస్తున్నారు.భక్తులు అమ్మవారికిరోజొక ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి. అమ్మవారి ఆశీర్వాదాలు పంతులు చే పొందుతున్నారు.గ్రామ ఆడపడుచులు బతుకమ్మను అమ్మవారి సన్నిదానం నుండి రామారామానే ఉయ్యాలో అంటు పాటలు పాడుతూ, యువతులు డీజే పాటలకు అనుగునంగా ఆటలాడుతూ, గ్రామానికి దగ్గరలో ఉన్న చింతల చెరువులో నిమజ్జనం చేశారు. గ్రామ పంచాయతీ గ్రామనుండి చింతల చెరువువరకు ప్రత్యేక విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. నిమజ్జన అనంతరం దుర్గాదేవి సన్నదానానికి చేరుకొని 108 నామాలతో అర్చన చేసిన కుంకుమ,గాజులను అమ్మవారి మాలదారుల చేతుల మిదుగా దేవి ఆశీర్వాదాంగ స్వీకరించారు. నేడు సాయంత్రం ప్రత్యేకంగా అమ్మవారు భక్తులకు సరాస్వతి అవతారంలో నవదుర్గమాత దర్శమిస్తారని సురేష్ పంతులు తెలియజేశారు. పూజ అనంతరం అమ్మవారి ముందు ఉంచిన నోటుబుక్కులను,పెన్నులను విద్యార్థులకు,నిర్వహణ కమిటి అందజేస్తారని తెలియజేసింది.

# దేవి కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి



## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని బాలానగర్ డివిజన్ లోని పలు ఉత్సవ కమిటీల ఆహ్వానాల మేరకు మండపాలలో ఏర్పాటు చేసిన దుర్గమాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని సత్యం శ్రీరంగం చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దసరా నవరాత్రుల సందర్భంగా ప్రజలు ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలను శ్రద్ధగా నిర్వహిస్తున్న తీరును అభినందించారు. స్థానిక యువత, కాలనీ వాసులు ఎంతో శ్రద్ధగా, భక్తి భావంతో మాత ఉత్సవాలను జరుపుకుంటున్న తీరు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని, ప్రజలందరికీ ఐశ్వర్యం, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని తల్లిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పా రెడ్డి, శితల్ రాజ్ పురోహిత్, మహేందర్, హేమంత్, శేఖర్ గజానంద్, అనీష్ రెడ్డి, శంకర్, శామ్యూల్, రాఖీ, కృపాకర్, సరోజ, ఎడ్ల రమేష్, ఎడ్ల మనోజ్, అనిల్, భాస్కర్, ప్రశాంత్, లడ్డు, కిషోర్, రాజేష్, అనురాధ, శిరీష, మౌనిక స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# 33 కె.వి నూతన విద్యుత్ లైన్ ప్రారంభం



### బోనకల్ మండల పరిధిలోఅంతరాయాలు లేని నిరంతర విద్యుత్ సరఫరా

### జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాస చారి

**టైమ్స్ ఆఫ్ వార్త బోనకల్**

మధిర 132 కెవి సబ్ స్టేషన్ నుండి బోనకల్ సబ్ స్టేషన్ కు సరఫరా అవుతున్న 33 కెవి లైన్స్ కి ప్రత్యామ్నాయంగా ఇన్ అండ్ అవుట్ గోయింగ్ లైన్స్ పెద్దగోపతి 132 కెవి సబ్ స్టేషన్ నుండి 33 కెవి లైన్స పాలడుగు క్రాస్ రోడ్డు నుండి రావినూతల విద్యుత్ కేంద్రం వరకు సుమారు 6.5 కిలోమీటర్స్ దూరానికి నూతన విద్యుత్తు లైన్స్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా రావినూతల విద్యుత్ ఉపకేంద్రం లో నూతన బ్రేకర్స్ ను ఏర్పాటుచేసి, ఆ విద్యుత్తు లైన్స్ ను ఖమ్మం జిల్లా సూపర్డెంట్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాస చారి ప్రారంభం చేశారు. దీనితో మధిర 132 కేవీ సబ్ స్టేషన్ నుండి రాయి నూతల విద్యుత్ కేంద్రమునకు సరఫరా అయ్యే విద్యుత్ లైన్స్ లో ఏమైనా అంతరాయాలు ఏర్పడినప్పుడు తక్షణం ప్రత్యామ్నాయంగా పెద్దగోపతి ఉప కేంద్రం నుండి రావినూతల విద్యుత్ ఉపకేంద్రం కు విద్యుత్ సరఫరా అయ్యే విధంగా ఏర్పాట్లు చేశారు. అంతేకాకుండా రావినూతల విద్యుత్ ఉపకేంద్రం 33 కెవి లైన్స్ నుండి జానకిపురం, మోటమర్రి, సిరిపురం ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాలకు కూడా ప్రత్యామ్నాయ నిరంతర విద్యుత్ సరఫరా అందించే విధంగా సుమారు 70 లక్షల రూపాయలు వ్యయంతో ఈ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ డి ఈ బండి శ్రీనివాసరావు, వైరా సబ్ డివిజన్ ఏడిఈ పి. కిరణ్ కుమార్, ఏ.ఈ టి.మనోహర్ బోనకల్ , ఏ.ఈ సాయి కుమార్ వైరా రూరల్, బోనకల్ విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మోడీ "మన్ కి బాత్" 126 ఎపిసోడ్‌ను వీక్షించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

### ముఖ్య అతిథిగా బిజెపి రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్..



**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

ప్రధాని నరేంద్ర మోడీ (మనసులోని మాట) "మన్ కి బాత్" 126 ఎపిసోడ్ వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద రిక్రియేషన్ క్లబ్ లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్ విచ్చేశారు , ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని లక్ష్మణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు, దేశ ప్రజలతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ "మన్ కీ బాత్" కార్యక్రమం ద్వారా ఆత్మీయంగా సంభాషించారనీ. ఈ సందర్భంగా ఆయన దేశ అభివృద్ధి, సాంకేతిక ప్రగతి, యువత పాత్ర, పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ భారత్ కార్యక్రమం, మహిళా సాధికారత వంటి పలు కీలక అంశాలపై తన ఆలోచనలు పంచుకున్నారు.ప్రధాని సాధారణ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు, సూచనలు తెలుసుకుంటూ, స్ఫూర్తిదాయక కథనాలను పంచుకోవడం ఈ కార్యక్రమం ప్రత్యేకత. ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు దేశ అభివృద్ధిలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. "మన్ కీ బాత్" ద్వారా ప్రధాని దేశ యువతకు, రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, శాస్త్రవేత్తలకు, వ్యాపారవేత్తలకు, కార్మికులకు ప్రోత్సాహం అందజేస్తూ, భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.మన్ కీ బాత్ కార్యక్రమం ప్రజలలో దేశభక్తి, సేవా భావం, సామాజిక బాధ్యతా స్ఫూర్తిని పెంపొందించే వేదికగా నిలుస్తోందనీ. కార్యక్రమ అనంతరం వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు, వివేకా నంద నగర్ కాలనీ వాసులు, పలు సంఘాల నాయకులు, విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి ఐకే రెడ్డి, బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్‌జిల్లా ప్రతినిధి**

తలమడుగు మండలం ఉండం గ్రామంలో ఆయుష గార్డెన్ లో ఆదివారము జరిగిన మావల ఎంపిడివో ఆకుల భూమయ్య పదవీ విరమణ కార్యక్రమానికి మాజీమంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి , తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి హాజరై పదవీ విరమణ శుభకంక్షలు తేలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీడీవో భూమయ్య ఏంతో సౌమ్యలుగా ఉంటూ విధి నిర్వహణలో ఏంతో బాధ్యతా యుతంగా పనిచేయడం జరిగింది అన్నారు.ప్రజాలకు ఎంపీడీ వో గా భూమయ్య అందించిన సేవలను మాజీ మంత్రి,ఐకే రెడ్డి , బోరంచు శ్రీకాంత్ రెడ్డి లు అభినందించారు.

## "ఆపదలో తోడ్పడేవాడే నిజమైన దేవుడు"

### మతోన్మాదం మానవత్వాన్ని మింగేస్తుంది: పల్లా కొండలరావు

**టైమ్స్ ఆఫ్ వార్త-బోనకల్**

"అజ్ఞానాన్ని పారద్రోలి అన్యాయంపై పోరాడటమే దైవత్వం. ఆపదలో ఉన్నవారికి సాయం చేసే గుణం కలిగిన ప్రతి ఒక్కరూ దేవుడే" అని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు అన్నారు. బోనకల్ సీపీఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ నిర్వహించారు. ఇందులో "ఎవరు దేవుడు?" అనే అంశంపై ప్రధాన ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమయానికి సహాయం చేసే వ్యక్తిని 'దేవుడిలా వచ్చాడు' అని అంటారని, నిజానికి సాటి మనిషికోసం పాటుపడేవాడే దేవుడని పేర్కొన్నారు. ఇతరులను ద్వేషించడం, దోచుకోవడం మనిషిలోని దెయ్యపు లక్షణాలని, అజ్ఞానం తొలగితేనే మానవుడు ఉన్నత స్థితికి చేరతాడని చెప్పారు. విగ్రహాల్లో దేవుడు ఉండడని, మతాలు-దేవుళ్లను మనుషులే సృష్టించుకున్నారని, మతోన్మాదం మానవత్వాన్ని మింగేస్తుందని వ్యాఖ్యానించారు. "పూజారులకు రోగం వస్తే వారు కూడా ఆసుపత్రులకే వెళ్తారు. వైద్యులే వారికి దేవుళ్లు అవుతారు. మానవత్వం కన్నా మించిన మతం లేదు" అని స్పష్టం చేశారు. "మనిషిని మనిషి సంపూర్ణంగా విశ్వసించే పరిస్థితులు వచ్చినప్పుడు మతం, దేవుళ్లు అంతర్ధానం అవుతారు. అప్పుడు మానవుడే ఉన్నతుడిగా ఎదుగుతాడు. అలాంటి సమాజం కోసం మనసున్నవాళ్లంతా కలసి పోరాడాలి" అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి సీపీఎం మధిర డివిజన్ నాయకులు బంధం శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. సీపీఎం జిల్లా నాయకులు చింతల చెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షులు జొన్నలగడ్డ సునీత, డాక్టర్ కృష్ణవేణి, పి.వి.అప్పారావు, అప్పాచారి, మురళి, బోయినపల్లి పున్నయ్య, చలమల హరికిషన్‌రావు, అజేయ్ కుమార్, కుక్కల కోటేశ్వరరావు, గుగులోతు నరేష్, బోయినపల్లి కొండ, చేపూరి వెంకటేశ్వర్లు, గండు సైదులు తదితరులు పాల్గొన్నారు.



## రిమ్స్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### పాల్గొన్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు

**టైమ్స్ ఆఫ్ వార్త - ఆదిలాబాద్‌జిల్లా ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రి లో ఆదివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వెడుకల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్ లు,పాల్గొని మహిళాలతో కలసి అట,పా టాలతో అలారించారు.

## అన్నదానన్ని ప్రారంభించిన ఎస్సై వెంకన్న

**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**



మండల పరిధిలోని రాయన్నపేటలో జరుగుతున్న దేవి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి హాజరైన ఎస్సై వెంకన్న అమ్మవారి పూజా కార్యక్ర మంలో పాల్గొని , కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై వెంకన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొమ్మినేని కొండలు రావు , పరుచూరి కోటేశ్వరరావు, చావా నాగేశ్వరావు, కమిటీ సభ్యులు చింతకాయల సతీష్, మద్రిదు నరేష్, రవి, సురేష్, గోపి చందు, అవినాష్, వీరబాబు , సతీష్, శంకర్, రాజేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా ఉపేందర్

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

చింతకాని గ్రామానికి చెందిన పొనుగోటి ఉపేందర్ గ్రూప్-2 లో ఎక్సైజ్ శాఖ లో ఎస్ ఐ గా ఉద్యోగం పొందాడు.



## మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంబిబిఎస్ సీటు సాధించిన మనీషాకు స్టెతస్కోప్ బహుమతి

### పాతర్లపాడు గ్రామానికి గర్వకారణం: మాగి ముఖేష్

**టైమ్స్ ఆఫ్ వార్త-బోనకల్**



మండలంలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన గార్లపాటి మనీషా ఎంబిబిఎస్ సీటు సాధించి ఊరికి గౌరవం తీసుకువచ్చింది. గార్లపాటి సైదులు-ఏసు కర్ణ దంపతుల కుమార్తె అయిన మనీషా, నీట్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో లిలి3915 ర్యాంకులిలి సాధించి ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటు పొందింది. ఈ సందర్భంగా మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించి, ప్రతీకాత్మకంగా స్టెతస్కోప్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్ మాట్లాడుతూ%-% "మనీషా కృషి, పట్టుదల ఫలించి ఊరికి వన్నె తెచ్చింది. ఇది పాతర్లపాడు గ్రామానికి గర్వకారణం" అని అభిప్రాయపడ్డారు. కడు పేదరికంలో పెరిగిన మనీషా తండ్రి రెండు గేదెలను మేపుకుంటూ పాలు అమ్ముతూ జీవనం కొనసాగిస్తుండగా, తల్లి రోజూవారీ కూలీ పనులు చేస్తుంది. ప్రభుత్వ పాఠశాల, కళాశాలలోనే చదివి ఈ స్థాయికి చేరుకోవడం ప్రతి ఒక్కరికీ ఆదర్శం కావాలని అన్నారు. "భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ప్రజలకు సేవ చేయాలని మనసారా కోరుకుంటున్నాం" అని మాగి ముఖేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరో మధిర నియోజకవర్గ అధ్యక్షులు శ్యామ్, బీఎస్పీ పార్టీ నాయకులు దారెల్లి రమేష్, దారెల్లి సురేష్, మాతంగి వెంకయ్య, మాతంగి రాము, మాగి యశ్వంత్, గట్టిగుండె విక్కీతో పాటు గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మార్కెట్ డైరెక్టర్‌గా శేషగిరిరావు

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**

పి.ఎ.సి.యస్ నాగులవంచ సంఘ అధ్యక్షులు నల్లమోతు శేషగిరిరావుముదిగొండ చింత కాని మండలంలో నూతనంగా ఏర్పడిన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి బాధ్యతలు స్వీకరించుతున్న సందర్భంగా వారికి పి.ఎ.సి.యస్ నాగులవంచ కార్యదర్శి సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేసినారు.



## ఎన్ఎస్‌పి క్వార్టర్స్‌లో అన్నదానం

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



మండల పరిధిలోని నాగులవంచ ఎన్ ఎస్ పి కోటర్స్ లో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళ భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్ర మంలో.. జర్నలిస్టులు సురేందర్ కుమార్, మల్లేశ్వరి, పిచ్చయ్య, తిరుపతా చారి, సందీప్ రెడ్డి, రామారావు, గ్రామ పెద్దలు అంబటిశాంతయ్య,ఆలస్యం బసవయ్య, మానుకుంట్ల సుబ్బారావు, తోటకూర వెంకట నరసయ్య, అంబటి సత్యనారాయణ, మద్దినేని వెంకటేశ్వర్లు, కొండ గోపి, తోటకూరి పుల్లారావు, అంబటి లచ్చయ్య,అంబటి సత్యనారాయణ, తోటకూరి భాస్కర్, అంబటి సైదేశ్వర రావు, అంబటి రాంబాబు అంబటి రాంబాబు,తన్నీరు వెంకటేశ్వర్లు, కె చంద్రశేఖర్, చిక్కు సాంబయ్య వంకాయలపాటి శివ, కందిమల్ల పుల్లయ్య, కందరబోయిన తిరపయ్య, నెల్లూరి రమేష్, కొమ్మినేని బాబు,రొయ్యల వెంకట నరసయ్య, కందిమల్ల రామారావు, అయినాల నాగేశ్వరరావు, బైరు వెంకటేశ్వర్లు, కందరపోయిన కొండలు, మోతుకూరి సత్యనారాయణ, నన్నక నాగేశ్వరరావు, కే వెంకటేశ్వర్లు, మల్లెలగిరి, కొక్కు నరసింహారావు, కామాల శ్రీ, ఆలస్యం పుల్లమ్మ, జొన్నలగడ్డ రాణి, అంబటి పద్మ, స్వప్న, గ్యాంగ్ యూత్ కమిటీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.1,11,116లు అందజేత

**టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని**



గాంధీనగర్ కాలనీలో శ్రీ కోదండ రామస్వామి ఆలయ నిర్మాణానికి 1,11,116 రూపాయలు అందజేసిన కన్నెబోయిన సీతారామయ్య ఖమ్మం జిల్లా చింతకాని మండలం గాంధీనగర్ కాలనీలో నూతనంగా నిర్మాణం జరుపుకుంటున్న శ్రీ కోదండ రామస్వామి నూతన ఆలయ నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు, కేబుల్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కన్నెబోయిన సీతారామయ్య 1,11,116 రూపాయలు విరాళంగా అందజేశారు. ఆదివారం నూతనంగా నిర్మాణం జరుపుకుంటున్న శ్రీ కోదండ రామస్వామి ఆలయ ప్రాంగణ ప్రాంతంలో శ్రీదేవి నవరాత్రులలో భాగంగా చండీయాగం నిర్వహించారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన చండీయాగం అనంతరం శ్రీ కోదండ రామస్వామి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు లక్ష 11వేల116 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూరపాటి రామ్మోహన్ రాజు, బత్తుల కొండలరావు, గుంజ కృష్ణ, కోటేశ్వరమ్మ, ఆలయ పూజారి జనార్ధన్ తదితరులు పాల్గొని వారికి కృతజ్ఞలు తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

# విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం

- ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని రాజీలేని కృషితో జీవితంలో రాణించాలి
- పద్మశాలి ప్రతిభ పురస్కార్(2025) విద్యార్థులకు అవార్డుల అందజేత
- డాక్టర్ వన్నాల వెంకటరమణ



వరంగల్,సెప్టెంబర్28,టైమ్స్ఆఫ్ వార్త:
అవార్డులు అందుకున్న విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్ణయించుకుని రాజీలేని కృషితో జీవితంలో రాణించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆకాంక్షించారు. ఆదివారం పద్మశాలి ఆఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (పోపా) ఉమ్మడి వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పద్మశాలి ప్రతిభ పురస్కార్ (2025) పద్మశాలి ప్రముఖులకు-రిటైర్డ్ ఉద్యోగులకు జరిగిన ఆత్మీయ సన్మానోత్సవం కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ ముఖ్య అదితిగా పాల్గొని, విద్యార్థులకు, పద్మశాలి సోదరులకు అవార్డులను ప్రధానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....మన తెలంగాణాలో పద్మశాలిలు 3శాతం-25 మంది శాసన సభ్యులు ఉండాల్సిన పరిస్థితి కానీ, ఇప్పుడు ఇద్దరు శాసన సభ్యులకె పరిమితం అయ్యామని, ఇది ఎక్కడి లోపం అని మనం లోతుగా విశ్లేషణ చెయ్యాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఎందుకు అంటే స్వతంత్రం వచ్చినప్పటి నుండి వివక్షతో బీసీలు, చేనేత కార్మికులు వెనుకబడే ఉంటున్నారు. విద్యార్థులుగా ఉన్న మీరు భవిష్యత్తు లో మంచి ఉన్నత స్థాయిలో ఉండాలని, అదేవిధంగా రాజకీయాలలో కూడా రాణించి, చట్టసభలలో మన సంఖ్య పెరిగితే తప్ప, మనకు న్యాయం జరగదు. కాబట్టి మీరు భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు. ఈ దిశగా అలోచించి మీరు దేశ ప్రగతికి భాగస్వామ్యం కావాలని, చట్టసభలలోకి మనం వచ్చేటట్లు ఇప్పటి నుండి ఆలోచన చేయాలని డాక్టర్ వన్నాల వెంకట రమణ అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు, అఖిల భారత పద్మశాలి సంఘం కందికట్ల స్వామి, పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్, రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గుంది కామేశ్వర్, ప్రతిభ పురస్కార్ కన్వీనర్ గోషికొండ సుధాకర్, కోశాధికారి భైరి శ్యామ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాము శ్రీనివాస్, డాక్టర్ కూరపాటి రమేష్, డాక్టర్ అంబటి అజయ్, ప్రెస్ క్లబ్ చైర్మన్ గడ్డం కేశవమూర్తి, పద్మశాలి ఆత్మీయ సోదరులు, తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాన కార్యక్రమం.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



నాగులవంచ గడివి సెంటర్ వద్ద కనకదుర్గమ్మ విగ్రహం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు కనకదుర్గమ్మ దగ్గర హోమం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆలస్యం వెంకటేశ్వర్లు, అంబటి శాంతయ్య, ఆలస్యం బసవయ్య, మునుకుంట్ల సుబ్బారావు, అంబటి సైదేశ్వర రావు, తోటకూరి వెంకట నరసయ్య, చావా అరుణ్ కుమార్, మద్దినేని వెంకటేశ్వర్లు, అంబటి లచ్చయ్య, ఆలస్యం రవి, ఆలస్యం శీను,ఆలస్యం నరసయ్య, మైలవరపు లింగయ్య, కొమ్మినేని బాబు, విగ్రహం దాతతాత శ్రీను, జర్నలిస్టులు సురేంద్ర కుమార్, పిచ్చయ్య,మల్లేశ్వరి, జి రామారావు, గంటల తిరపతా చారి, సందీప్ రెడ్డి, నిర్వాహ కమిటీ సభ్యులు ఆలస్యం వెంకట్రావు, బండి అనిల్ కుమార్, పాపినేని అవినాష్, పొన్నం అభిరామ్, ఆలస్యం నరసయ్య, ఆలస్యం రామారావు, కిలారి తరుణ్, అభిలాష్, రామారావు, కిలారి తరుణ్, నెల్లూరు సురేష్, బండి గౌతమ్, ఆలస్యం సుధాకర్, అంబటి సాకేత్, వల్లభి, గోవిందరావు, రౌతు నరేష్, కాసరగడ్డ బంటి, ఆలస్యం నరసయ్య, డాక్టర్ మురళి, తన్నీరు విక్కి, ఆలస్యం కృష్ణ కాంత్, నేతి వెంకట్ నర్సయ్య, ఆత్మకూరి నాగేశ్వరరావు, ఆలస్యం సందీప్ తదితరులు పాల్గొన్నారు

## పెంట్యాల ఆర్థిక సహాయం



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని
ప్రొద్దుటూరు గ్రామం వాసి తాళ్లూరి నాగరాజు (పరవ) దశదినకర్మ ఖర్చుల నిమత్తం రూ.5000లు కుటుంబానికి పెంట్యాల పుల్లయ్య ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

## కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని
మండల పరిధిలోని పాతర్లపాడులో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షులు, గ్రామ సంఘ సభ్యులుపాల్గొన్నారు.

# బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు గౌరమ్మ ఉయ్యాలో

### కూకట్ పల్లి రామారావు నగర్‌లో అట్ల బతుకమ్మ సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి
కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని రామారావు నగర్ ప్రాంతాలు బతుకమ్మ సంబరాలతో కళకళలాడాయి. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు గౌరమ్మ ఉయ్యాలో.. అంటూ స్త్రీలు సమూహాలుగా పాడిన పాటలతో వీధులన్నీ మారుమోగాయి. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మహిళలు కూడళ్లకు తీసుకువచ్చి గుంపులుగా చేరి పాటలతో, ఆటలతో హొరెత్తించారు. రామరావు నగర్‌లో ఆడపిల్లల నుంచి పెద్దవారిదాకా అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగను జాతర వాతావరణంలో కొనసాగించారు. చప్పట్లు చరుస్తూ పాటకు తగ్గట్టే ఆటలాడుతూ, పూల వర్షం కురిపించినట్లుగా ఆనందం పంచుకున్నారు. ప్రతి ఇంటి మహిళలు తమ ఇళ్లలో తయారు చేసిన బతుకమ్మలను రంగుల పూలతో అలంకరించి తీసుకువచ్చారు. పూల సువాసన, పాటల రాగాలు, చప్పట్ల శబ్దాలతో ప్రాంతమంతా ఉత్సవమయ వాతావరణాన్ని సంతరించుకుంది. మహిళలు ఒకే తీరులో వలయంగా కూర్చుని ఆటలాడటం, పాటలు పాడటం చూసి చిన్నారులు కూడా ఉత్సాహంతో పాల్గొన్నారు. సాయంత్రం వరకు సాగిన ఈ అట్ల బతుకమ్మ వేడుకల్లో స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొని ఒకరితో ఒకరు శుభాకాంక్షలు పంచుకున్నారు. రామారావు నగర్ అంతా పూల వర్ణాలతో మెరిసిపోతూ అట్ల బతుకమ్మ జాతర ఘనంగా ముగిసింది...

## టి.వి.ఆర్ కాలనీ కమాన్‌ని ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ టి.వి.ఆర్ కాలనీ కమాన్ ని ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాల్కాజగిరి పార్లమెంట్ ఇన్ చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, టివిఆర్ కాలనీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శివదళ్ యువసేన ఆధ్వర్యంలో దసరా నవరాత్రులు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి ఫోర్త్ ఫేస్ లోనీ ఉండే యువకులు కొన్ని సంవత్సరాలుగా శివదళ్ యువసేన ఆధ్వర్యంలో దసరా నవరాత్రులు జరుపుతున్నారు, ప్రతి రోజు అమ్మవారి విగ్రహాన్ని ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. ఇదే కాలనీలో ఉండే కయితసిరిరెడ్డి విచ్చేసి, అన్నదానం కార్యక్రమం చేస్తానంటూ ముందుకు వచ్చి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివదళ్ కమిటీ సభ్యులు వినయ్, ఏవికే ,విశ్వ, సిద్దు, కయిత సిరిరెడ్డి కి శాలువాతో సత్కరించి ఎంతో మహొన్నతమైన అన్నదాన కార్యక్రమం చేసినందుకు గాను ధన్యవాదాలు తెలియజేశారు..

## మత్కేపల్లి మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా అంబటి వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త- చింతకాని



మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా అంబటి వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా జరిగిన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ వైస్ చైర్మన్‌గా పరసగాని తిరుపతిరావు బాధ్యతలు చేపట్టగా, డైరెక్టర్లుగా నర్సంశెట్టి శ్రీనివాసరావు, బందెల నాగార్జున, మట్టబాబు రామిరెడ్డి, కాసిం సాహెబ్, మేకపోతుల రేవతి, వడ్డెల్లి వీరరాఘవులు, భూక్య బాలాజీ, వెంకటప్పయ్య, సత్యం గౌడ్, సింగు లక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ "ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు. రైతుల అభ్యున్నతి కోసం కృషి చేయడం మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, జోన్ ఇన్‌చార్జిలు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించి ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ రోజాదేవి రంగారావు..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి
శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని వెంకటేశ్వర్ నగర్ 35 బ్లాక్, వెంకటేశ్వర్ నగర్ 34 బ్లాక్, లలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాల దగ్గర పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు..



## భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలి

### డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆలంపల్లి జంగయ్య

(ఇబ్రహీంపట్నం టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి)



భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమిద్దామనీ,డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అల్లంపల్లి జంగయ్య ఎస్ఎఫ్ఐ యాచరం మండల కార్యదర్శి కంబాలపల్లి విప్లవ కుమార్ మాట్లాడుతూ భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా మాల్ కేంద్రంలో భగత్ సింగ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, భారతదేశ విముక్తి కోసం స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం 23 ఏళ్ల ప్రాయంలోనే ఉరి కొయ్యకు ప్రాణాలర్పించిన వీర కిషోరం భగత్ సింగ్ అని కొనియాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భగత్ సింగ్ ఆలోచనలకు విరుద్ధం గా మతోన్మాద విధానాలతో తినే తిండి, కట్టే బట్టపై ఆంక్షలు విధిస్తోందని ఆరోపించారు. భగత్సింగ్ జీవిత చరిత్రను కనుమరుగు చేసేందుకు యత్నిస్తోందని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి, వర్ధంతిలను అధికారికంగా నిర్వ హించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ నాయకులు చందు నాయక్, ప్రజా సంఘాల నాయకులు సత్యనారాయణ, రాములు, జంగారెడ్డి, ప్రభాకర్, కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2లో విజయం సాధించిన పొనుగోటి ఉపేందర్‌కు ఘన సత్కారం



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని
మండల కేంద్రంలోని వ్యవసాయ కుటుంబానికి చెందిన యువతా ఆదర్శంగా నిలిచిన పొనుగోటి ఉపేందర్ ఇటీవల రాష్ట్ర స్థాయి గ్రూప్ 2 ఫలితాలలో విజయం సాధించారు. ఈ ఘనతను పురస్కరించుకుని మాజీ చెన్నకేశవ స్వామి దేవాలయం చైర్మన్, నీటి సంఘం అధ్యక్షుడు కిలారు జగన్మోహనరావు ఉపేందర్‌ను శాలువాతో సత్కరించారు. జగన్మోహ నరావు మాట్లాడుతూ, "యువత ఉపేందర్‌ను ఆదర్శంగా తీసుకుని చదువుపై దృష్టి పెట్టి, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని కోరుతున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కిలారు మనోహర్, కిలారు వేణుగోపాల్, కిలారు బాబు రావు, మాజీ ఎంపీ టీ సి మెకనబోయినరాంబాబు, రహ్మతుల్లా, షంషుద్దీన్, కొలానా గేశ్వర్రావు, జహీర్ ఖాన్, పొనుగోటి వెంకటేష్, పొనుగోటి రత్నాకర్, కొడవకంటి మోహనరావు, గడ్డం వెంకటేశ్వర్లు, గంధ సిరిశ్రీను, పొట్ల బాబు, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

# అమ్మవారిని ఆరాధించడం వల్ల ధైర్యం, శక్తి, స్ఫూర్తి లభిస్తాయి..

**దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో ఎమ్మెల్యే నాగరాజు...**





**హనుమకొండ,సెప్టెంబర్28,టైమ్స్ఆఫ్ వార్త:**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ గోపాలపూర్ దేవరాజు కాలనీలో నవదుర్గా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవి అమ్మవారికి ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆదివారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నవదుర్గ ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు, స్థానిక కార్పొరేటర్, డివిజన్ అధ్యక్షుడు, సీనియర్ నాయకులను ఆహ్వానించి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు మన సంస్కృతి, ఆధ్యాత్మికత, భక్తి పరంపరలకు ప్రతీక. ఈ ఉత్సవాలు ప్రజల్లో ఐక్యత, సౌహార్దం, సాంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొం దిస్తాయి. సమాజంలో స్త్రీ శక్తి ప్రాధాన్యతను తెలియజేసే ఈ నవరాత్రి వేడుకల్లో అమ్మవారిని ఆరాధించడం ద్వారా మనకు ధైర్యం, శక్తి, స్ఫూర్తి లభిస్తాయి. ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో పాల్గొని, ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ప్రభుత్వం తరఫున ఉత్సవాల కోసం అవసరమైన సదుపాయాలను సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు, కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, జే.బి.ఎం. ఛైర్మన్ జున్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాసగొని జనార్దన్ గౌడ్, గోడిశాల సంధ్య, పవన్, కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్సై పస్తం శ్రీనివాస్

**ఐనవోలు,సెప్టెంబర్28,టైమ్స్ఆఫ్ వార్త:**



ఐనవోలు మండలం పంతిని గ్రామంలో నిర్వహించే సద్దుల బతుకమ్మ పండుగ ఏర్పాట్లను ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ పరిశీలించారు. ఆదివారం ఐనవోలు మండలం పంతిని గ్రామంలోని నాగుల చెరువు వద్ద మహిళలు బతుకమ్మ పండుగ వేడుకలు జరుపుకునే ప్రాంతాన్ని గ్రామ కాంగ్రెస్ నాయకులు బండి మహేందర్, కారోబార్ శ్యామ్ తో కలిసి ఎస్ఐ శ్రీనివాస్ పరిశీలించారు. బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో నిమజ్జనం చేసే స్థలాల చదును, లైటింగ్, ఇతర సౌకర్యాలను కల్పించాలని గ్రామ పంచాయతీ సిబ్బందికి ఎస్సై శ్రీనివాస్ సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు బండి మహేందర్, సమ్మెట రాజు, గ్రామ కారోబార్ శ్యామ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్కేపల్లి వ్యవసాయ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జునకు ఘన సన్మానం



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**
మత్కేపల్లి వ్యవసాయ కమిటీ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన బందెల నాగార్జునను జగన్నాధపురం గ్రామ కాంగ్రెస్ కమిటీ ఘనంగా సన్మానం నిర్వహించింది. కార్యక్రమంలో నాయకులు, పార్టీ కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# రేషన్ డీలర్ల సమస్యలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు వినతిపత్రం

**తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీ సుంకర రామారావు**



**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**
పి.సి.సి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నారాయణపురం అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, గత ఆరు నెలలు గా కమిషన్ రాక ఆర్థిక ,సమస్యలతో కుటుంబ పోషణ భారమై అనేక విధాలుగా ఇబ్బందులు పడుతున్నటువంటి రేషన్ డీలర్లకు మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా అమలు చేసి హెల్త్ కార్డులు ఇప్పించాలని వినతిపత్రం సమర్పించడం జరిగింది ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు బంధం అచ్చయ్య, బోనకల్ మండల నూతన అధ్యక్షులు అశోక్, కార్యదర్శులు అశోక్ కుమార్, భూక్య వరలక్ష్మి, . పలువురు డీలర్లు పాల్గొన్నారు

# విద్యుత్ సమస్యపై శాశ్వత పరిష్కారం చూపిన ఎమ్మెల్యే నాగరాజు

**33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు**

**ఆనందం వ్యక్తం చేసిన ప్రజలు**





**పర్వతగిరి,సెప్టెంబర్28,టైమ్స్ఆఫ్ వార్త:**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో 33/11కెవి విద్యుత్ సబ్ స్టేషన్ కు ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్. నాగరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...జమలాపురం గ్రామం పరిధిలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటవడం ఒక చారిత్రాత్మక సంఘటన. ఈ సబ్‌స్టేషన్ ప్రారంభం కావడంతో పర్వతగిరి మండలం, పరిసర గ్రామాలకు స్థిరమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా లభిస్తుంది. వ్యవసాయం, గృహోపయోగం, చిన్నపాటి పరిశ్రమలు అన్నీ దీనివల్ల లాభపడతాయి. విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఇది శాశ్వత పరిష్కారం కానుంది. రైతులు భూగర్భ జలాలను సాగు కోసం సులభంగా వినియోగించుకునేలా, విద్యార్థులు అడ్డంకులు లేకుండా చదువుకునేలా, గ్రామాలు అభివృద్ధి దిశగా వేగంగా పయనించేలా ఈ సబ్‌స్టేషన్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి సక్రమంగా మౌలిక వసతులు అందించడానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ ఉద్యోగాల భర్తీ చారిత్రాత్మకం

(మొదటి పేజీ తరువాయి)..



రాష్ట్ర ప్రజల మేలు కోసం ప్రజా ప్రభుత్వం ప్రణాళిక అబద్ధంగా పనులు చేసుకుంటూ ముందుకు పోతుందని తెలిపారు. 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల పక్షాన బ్యాంకులకు జమ చేసాం. రాష్ట్రంలో 1.95 కోట్ల కుటుంబాలు ఉంటే 96 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం దేశంలోని ఏ రాష్ట్రంలో ఈ కార్యక్రమం జరగడం లేదు అన్నారు. గతంలో రేషన్ షాపుకు బియ్యం రాగానే వాటిని బహిరంగ మార్కెట్లో అమ్ముకునే వారు అని గుర్తు చేశారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ కోసం 13500 కోట్లు ప్రతి సంవత్సరం ఖర్చు చేస్తున్నాం సన్నధాన్యం సాగు చేసే రైతులకు 500 బోనస్ ఇస్తున్నట్టు తెలిపారు. నారాయణపురం గ్రామంలో 455 విద్యుత్ మీటర్లు ఉండగా 365 మంది 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ను వినియోగించుకుంటున్నారని తెలిపారు. మీ అందరి పక్షాన ఆర్థిక శాఖ నుంచి విద్యుత్ శాఖకు ప్రతి సంవత్సరం కేవలం నారాయణపురం గ్రామస్తుల పక్షాన 33.60 లక్షల రూపాయలు చెల్లిస్తున్నాం అన్నారు. గోదావరి కృష్ణ నదిపై పెండింగ్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులు పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. నీళ్లు పారితేనే గ్రామాలు పచ్చగా ఉంటాయి రైతులు కూలీలు బాగుంటారు గ్రామం బాగుంటేనే విద్య వైద్యం అన్ని రంగాలు బాగుంటాయన్నారు. 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు రాష్ట్రంలో ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం కళ్ళముందే కూలిపోయింది అన్నారు. గత ప్రభుత్వ పెద్దలు వనరులు కొల్లగొట్టి రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసాన్ని సృష్టిస్తే తమ ప్రభుత్వం ఆర్థిక పాలన సంక్షేమ వ్యవస్థలను గాడిలో పెట్టి ప్రణాళిక అబద్ధంగా ముందుకు పోతుందని తెలిపారు. రాష్ట్రాన్ని ప్రపంచంతో పోటీపడేలా సిద్ధం చేయాలని ఆలోచనతో ఉరుకులు పరుగులతో యావత్ క్యాబినెట్ పనిచేస్తుంది అన్నారు. మధుర నియోజకవర్గంలో ప్రతి నాయకుడు ఒక ఎమ్మెల్యేగా భావించి ఏ పనులు కావాలో తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. గత పది సంవత్సరాలు అధికారం లేకపోయినా అధికారులు వేధించిన ఏదో ఒక రోజు అధికారం వస్తుంది అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుంటామని భావించి తనతో పాటు నడిచిన అందరూ తనకు గుర్తు ఉన్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు ముందు తాను మొదటి నియోజకవర్గం అంతా పాదయాత్ర చేశాను ఈ నియోజకవర్గంలో ప్రతి అంగుళం తనకు తెలుసు అన్నారు. ఈ నాయకుడు ప్రజల కోసం పనిచేస్తారు, ఎవరి పనితీరు ఏంటి, ఈ గ్రామంలో గుడి బడి ఎత్తిపోతల కరెంటు ప్రతి సమస్యను తాను రాసుకొని వాటిని తూచా తప్పకుండా పరిష్కరించేందుకు ప్రతిరోజు ప్రయత్నం చేస్తుంటారని డిప్యూటీ సీఎం తెలిపారు.

# భారత్ ఖాతాలో ఆసియాకప్

(మొదటి పేజీ తరువాయి)..



కానీ పిచ్ పరిస్థితిని బట్టి వీరు రిస్కీ షాట్లకు వెళ్లకుండా, అడపాదడపా బౌండరీలతో పరుగులను రాబట్టారు. తొమ్మిదో ఓవర్‌లో శాంసన్ క్యాచ్‌ను తలత్ జారవిడిచాడు. స్పిన్నర్లు అబ్రార్, సయీమ్ ఓవర్లలో వీరు చెరో సిక్సర్‌తో ఆకట్టుకున్నారు. కానీ చక్కగా కుదురుకున్న ఈ జోడీని 13వ ఓవర్‌లో అబ్రార్ విడదీశాడు. శాంసన్ క్యాచ్‌ను ఫర్హాన్ పట్టేయడంతో నాలుగో వికెట్‌కు 57 పరుగుల కీలక భాగస్వామ్యం ముగిసింది. డెత్ ఓవర్లలో తిలక్-దూబే ద్వయం జోరు పెంచింది. 15వ ఓవర్‌లో అతడి 4,6.. దూబే 4తో 17 రన్స్ వచ్చాయి. తర్వాతి ఓవర్‌లోనే దూబే సిక్సర్ బాదగా తిలక్ 41 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేశాడు. కానీ 17వ ఓవర్‌లో పేసర్ షహీన్ కేవలం ఆరు పరుగులే ఇచ్చి ఉత్కంఠ పెంచాడు. అయితే దూబే సిక్సర్‌తో 18వ ఓవర్‌లో 13 రన్స్ వచ్చాయి. 19వ ఓవర్‌లో దూబే అవుటైనా.. ఆఖరి ఓవర్‌లో 10 రన్స్ కావాల్సిన వేళ తిలక్ 6, రింకూ (4 నాటౌట్)తో మ్యాచ్‌ను అద్భుతంగా ముగించారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పాక్ ఇన్నింగ్స్ ఆరంభానికి, ముగింపునకు పొంతన లేకుండా సాగింది. ఓపెనర్లు ఫర్హాన్, ఫఖర్ భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగి పరుగులు రాబట్టడంతో 180ం స్కోరు ఖాయమనిపించింది. అటు పేస్, స్పిన్ తేడా లేకుండా ఫర్హాన్ స్వేచ్ఛగా బ్యాట్ ఝుళిపించాడు. అయితే తొలి పది ఓవర్ల పాటు పాక్ ఆధిపత్యమే సాగినా..స్పిన్నర్లు సరైన సమయంలో వికెట్లను పడగొట్టి భారత్‌కు రిలీఫనందించారు. కుల్దీప్ అయితే తన చివరి రెండు ఓవర్లలో ఏడు పరుగులే ఇచ్చి నాలుగు వికెట్లు తీయడం విశేషం. ఫీల్డింగ్‌లోనూ భారత్ అదుర్స్ అనిపించుకుంది. హార్దిక్ లేకపోవడంతో శివమ్ దూబే కొత్త బంతితో బౌలింగ్ ఆరంభించాడు. అటు బుమ్రాను మాత్రం ఫర్హాన్ ఎప్పటిలాగే అవలీలగా ఆడేశాడు. అతడు వేసిన ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లో 4,6తో 13 రన్స్ రాబట్టాడు. దీంతో పవర్‌ప్లేలో పాక్ 45 రన్స్ సాధించింది. అనంతరం కుల్దీప్ రెండు వరుస ఓవర్లలో ఫర్హాన్ ఒక్కో సిక్సర్‌తో ఒత్తిడి పెంచడమే కాకుండా, 35 బంతుల్లోనే ఫిఫ్టీ పూర్తి చేశాడు. అయితే ఈసారి తను గన్ సెల్యూట్ సంబరాల జోలికి మాత్రం పోలేదు. ఇక పదో ఓవర్‌లో మరో సిక్సర్‌తో జోరు చూపిన ఫర్హాన్‌ను వరుణ్ దెబ్బతీశాడు. ‘పుల్’తో భారీ షాట్‌కు ప్రయత్నించిన తను డీప్ మిడ్ వికెట్‌లో తిలక్‌కు క్యాచ్ ఇచ్చాడు. అప్పటికే తొలి వికెట్‌కు 84 పరుగులు జత చేరాయి. వచ్చీ రాగానే సయీమ్ అయూబ్ రెండు ఫోర్లతో ఆకట్టు కోగా.. ఫఖర్ మరో ఫోర్‌తో పాక్ 12 ఓవర్లలో వంద పరుగులతో పటిష్టంగా కనిపిం చింది. అయితే 13వ ఓవర్ నుంచి స్పిన్నర్ల ఉచ్చులో చిక్కుకుని పాక్ బ్యాటర్లు విలవిల్లాడారు. కుల్దీప్, అక్షర్, వరుణ్ తమ వరుస ఓవర్లలో వికెట్లను పడగొడుతూనే పోయారు. 17వ ఓవర్‌లోనైతే కుల్దీప్ ఏకంగా ముగ్గురిని పెవిలియన్‌కు చేర్చాడు. మొత్తంగా స్పిన్నర్ల ధాటికి 33 రన్స్ వ్యవధిలో పాక్ చివరి 8 వికెట్లను కోల్పోయింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066